
Volume VI - Issue VII
July 2023

UESI

తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## సెల్ఫ్ రిలయన్స్

సంపాదకీయం

# స్వబుద్ధిపై ఆధారపడక...

తాను చేసిన పనిని గురించి ఆలోచిస్తూ ఎడారి మైదానంలో ఉన్న ఒక బావి దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. 'ఇలా జరుగుతుందని తనెప్పుడూ ఊహించలేదు' అని తనలో తాను గొణుక్కున్నాడు. తన ప్రజల బాధలు చూసి తట్టుకోలేకపోయాడు. తను వారిని ఆ బాధల నుండి విడిపించాలనుకున్నాడు కాని తప్పు జరిగింది. తను ఒకని చంపాడు. తాను చేసిన పని తెలిసిపోయింది. ఇప్పుడు ప్రాణాల కోసం పారిపోవాల్సి వచ్చింది. తన ప్రజలకు సహాయం చేయడానికి మరొక మార్గాన్ని కనుగొనాలి. కానీ ఎలా? పరిస్థితులను తన చేతుల్లోకి తీసుకోవడం సరైనది భావించాడు కాని పరిస్థితి వేరోక విధంగా మారింది. 'ఇప్పుడు ఏ మార్గాన్ని ఎంచుకోవాలి?' తనకు సరైన మార్గదర్శకత్వం అవసరమని భావించాడు. అతనే మోషే.

ఫరో కుమార్తె యొక్క దత్తపుత్రుడిగా చాలా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న తనకు, ఒకరోజు ఒక ఐగుప్తీయుడు తన తోటి హెబ్రీయులల్లో ఒకనిని దూషించడం చూశాడు. అప్పుడు, మోషే "ఇది నా సమస్య కాదు" అన్నట్లుగా కాకుండా, విషయాలను తన చేతుల్లోకి తీసుకొని ఆ ఐగుప్తీయుని చంపాడు. వానిని చంపడం ఫరోకు తెలుస్తుందని తెలుసు కానీ ఆ సమయంలో ఇశ్రాయేలీయులను బానిసత్వం నుండి బయటికి నడిపించగలననే స్వీయ నమ్మకం కారణంగా ఆ పని చేశాడు. ఫలితంగా భయంతో పారిపోవలసి వచ్చింది. కొన్ని సార్లు ఏదైనా చేయగలమని భావించి స్వీయ నమ్మకంతో ముందుకు వెళ్ళితే తప్పుదోవ పట్టగలం.

వ్యక్తిత్వం, స్వావలంబనకు విలువనిచ్చే ప్రపంచంలో, స్వతంత్రత, స్వయం సమృద్ధి ప్రశంసనీయమైన లక్షణాలు అయినప్పటికీ, మానవులుగా మన సామర్థ్యాల పరిమితులను గుర్తించడం చాలా అవసరం. 'మీరు మీ మనసును దానిపై ఉంచితే మీరు ఏదైనా చేయగలరు' అనే మాటలను వింటాం. దృఢ సంకల్పం, కృషి యొక్క శక్తిలో నిజం ఉన్నప్పటికీ, అది పూర్తిగా సరైనదికాదు. ఎందుకంటే, మానవులుగా మనకు పరిమితులు, బలహీనతలు ఉన్నాయి. వాటిని సంకల్ప బలంతో అధిగమించలేము. బదులుగా, మన పరిమితులను గుర్తించి దేవునిపై ఆధారపడడం చాలా ముఖ్యం.

సెల్ఫ్ రిలయన్స్‌కు తెలుగులో స్వీయ నమ్మకం, స్వీయ విశ్వాసం, స్వావలంబన లాంటి పదాలు ఉపయోగించబడ్డాయి. ఇది వ్యక్తులు స్వయం సమృద్ధిగా ఉండాలని, ఇతరులపై ఆధారపడకుండా వారి స్వంత సామర్థ్యాలు, వనరులపై ఆధారపడాలనే నమ్మకాన్ని సూచిస్తుంది. ఈ భావన మానవులలో చాలా లోతుగా పాతుకుపోయింది ఇది అనుకూల ఫలితాలే కాకుండా ప్రతికూల ఫలితాలకు దారి తీస్తుంది. వ్యక్తులు చాలా స్వావలంబనగా మారినప్పుడు, వారు ఇతరుల పట్ల అహంకారం, నిర్లక్ష్యపు భావాన్ని పెంచుకోవచ్చు. వారికి అవసరమైనప్పుడు సహాయం అడగడంలో కూడా ఇబ్బంది పడవచ్చు. ఇది ఒంటరితనానికి, ఒత్తిడికి దారి తీస్తుంది.

మానవులుగా, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నియంత్రించగల సామర్థ్యం మనకు పరిమితం. మన జ్ఞానంలో కూడా మనం పరిమితులమే. మనకు అర్థం కాని విషయాలు చాలా ఉన్నాయి. ఈ పరిమితులను గుర్తించడం వలన మన నియంత్రణకు మించిన పరిస్థితులలో అత్రుతగా అడుగులు వేయకుండా నివారించవచ్చు.

మనపై మనం ఆధారపడే బదులు, దేవునిపై ఆధారపడితే సవాలుతో కూడిన పరిస్థితులలో మనలను నడిపిస్తాడనే విశ్వాసం కలుగుతుంది. గొల్యాతును ఓడించడానికి దేవునిపై ఆధారపడిన దావీదు, రక్షణ కోసం దేవునికి ప్రార్థన చేసి సింహాల గుహ నుండి తప్పించబడిన దానియేలును చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. వారు దేవునిపై ఆధారపడిన వ్యక్తులకు ఉదాహరణ. అయితే, పరిస్థితిని తన చేతిలోకి తీసుకున్న మోషే స్వీయ నమ్మకానికి ఉదాహరణ.

సంవత్సరాల తరబడి ఎడారిలో గొర్రెల కాపరిగా జీవించిన తర్వాత, మోషే చివరికి తన స్వంత పరిమితులను అంగీకరించి దేవునిపై ఆధారపడే ప్రదేశానికి వచ్చాడు. నిర్గమకాండము 4:10-12లో, మోషే దేవునితో ఇలా అన్నాడు, "ప్రభూ, నీ సేవకుని క్షమించు. నేను మాట నేర్పరిని కాను, నేను నోటి మాంద్యము నాలుక మాంద్యము గలవాడను" అయితే దేవుడు ఇలా జవాబిచ్చాడు, "మనుష్యులకు నోరు ఇచ్చింది ఎవరు? నేను కాదా? ఇప్పుడు వెళ్ళు నేను నీకు మాట్లాడటానికి సహాయం చేస్తాను మరియు ఏమి చెప్పాలో నేర్పుతాను." తర్వాత దేవునిపై ఆధారపడి ఇశ్రాయేలీయులను బానిసత్వం నుండి బయటికి రప్పించిన తీరు చూస్తే తాను ఉహించన దానికంటే గొప్ప పనులను చేశాడు.

"నీ పూర్ణహృదయముతో ప్రభువునందు విశ్వాసముంచుకొనుము మరియు నీ స్వబుద్ధిపై ఆధారపడకుము నీ మార్గములన్నిటిలో ఆయనకు లోబడియుండుము, అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" అని సామెతలు 3:5-6లో చెప్పబడినట్లు మనం మన స్వబుద్ధిపై ఆధారపడక దేవునిపై ఆధారపడాలి.

దేవునిపై ఆధారపడటం అంటే జీవితంలో అన్ని అంశాలలో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మరియు మనం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ ఆయన నడిపింపు కోరడం. ఆయనపై ఆధారపడినప్పుడు, ఆయన అపారమైన జ్ఞానాన్ని, బలాన్ని పొందుతాం. స్వావలంబన మరియు స్వాతంత్ర్యాన్ని తరచుగా ప్రోత్సహించే ప్రపంచంలో, దేవునిపై ఆధారపడటం బలహీనతకు సంకేతంగా చూడవచ్చు. ఏదేమైనా, దేవునిపై ఆధారపడడం మనల్ని శక్తివంతం చేస్తుంది మరియు మనల్ని బలపరుస్తుంది. ఎందుకంటే, జీవితంలో ఎదురయ్యే సవాళ్లు మనల్ని ముంచెత్తినప్పుడు ఎటువైపు వెళ్లాలో తెలియక సతమతమవుతాం. కానీ మనం దేవునిపై ఆధారపడినప్పుడు, ఆయన మనకు మనం సాధించగలిగేదానికి మించిన స్పష్టతను, శాంతిని, బలాన్ని ప్రసాదిస్తాడు.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ

Volume VI - Issue VII, July 2023
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

| | |
|---|---|
| **Is Self-Reliance Godly or Worldly?** | 4 |
| సెల్ఫ్ రిలయన్స్ | 9 |
| **Role of Veterans in UESI** | 11 |
| రెవ.డా.జాన్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ హయ్యర్ | 13 |
| మల్టీ ట్యాలెంటెడ్ | 18 |
| నేరవేరిన ఆశ | 20 |
| సంఘముతో సంబంధం ఉందా? | 22 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388
Note:This account is only for VV & Literature purchases

## AUGUST THEME - FAITHFULNESS

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

2. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**
**విద్యార్థులకు - రూ. 150/-**
**గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-**
**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
**విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-**
**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
**ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-**



# *Is* Self-Reliance *Godly or Worldly ?*

He was born after many prayers of his parents. His name means "of the Sun or Bright Sun". He was raised a Nazarite. He was set apart with supernatural strength from God to do His work in the nation of Israel. He was good-natured, sarcastic, full of humor, and he fought with his wits as well as with his fists.

Soon he became great in his own eyes and began pursuing women outside of God's plan for his life. He began to trust himself and depend on his own abilities and strengths. In other words, he became worldly and self-reliant. In this state of mind, he was married to a Philistine woman. This self-reliance and not depending on God cost him dearly. His life came to an abrupt end. Of course, before his untimely death, he repented and sought forgiveness and guidance from God. He realized that his strengths and abilities are best utilized when he depends on God. At the end of the day, he did a grand finale of God's work.

Dear friend, you guessed it right. I am talking about the great bodybuilder Samson! Also, you guessed it right that I am talking about self-reliance.

## Self-Reliance

At this juncture, we need to define what self-reliance is and the categories of self-reliance.

Collins Online Dictionary defines Self-reliance as "the ability to do things and make decisions by yourself without needing other people to help you."

## Two kinds of self- reliance

### 1.Godly Self-reliance

God wants every believer to be self-reliant. It means He wants us to not to depend on others for our food, clothes, and other basic needs. The Apostle Paul puts this very clearly in 2 Thes 3:8, "…and we did not eat anyone's bread without paying for it; but with toil and labor we worked night and day, so that we might not burden any of you." (NRSV) In 3:11, he says, "For even when we were with you, we gave you this rule: "If a man will not work, he shall not eat."

In this kind of self-reliance, we put our efforts into using our abilities, strengths, talents and education and more than those things, we depend on God and His guidance. If we are living in Christ, He is our resource, and the Holy Spirit enables that power (Eph 3:16-20). We learn this from the lives of Shadrach, Meshach and Abednego.

Shadrach, Meshach, and Abednego replied, "O Nebuchadnezzar, we do not need to defend ourselves before you. If we are thrown into the blazing furnace, the God whom we serve is able to save us. He will rescue us from your power, Your Majesty. (Dan 3:16 -17)

At this time in history, King Nebuchadnezzar of Babylon was influenced by people around him to set up a gold statue and issue a decree requiring everyone in the land to bow down and worship it. Shadrach, Meshach and Abednego respectfully declined. When the whole kingdom was following along, they stood their ground, with faith that God would take care of them no matter the result.

But even if he doesn't, we want to make it clear to you, Your Majesty, that we will never serve your gods or worship the gold statue you have set up." Dan 3:18

Even in their position, Shadrach, Meshach and Abednego did not feel the need to defend their decision to not comply with the king's edict. They remained calm and confident in the



face of the king's life-threatening anger at them. They had faith that God would save them because they trusted God would take care of them. But the part that is most astonishing is their focus on God, even if He didn't save them from the flames. Their faith allowed for contentment with whatever the outcome. They trusted God completely. They were not motivated by their own success or glory when they refused to bow down, but rather

by the fact that God would be glorified through the result of either their sacrifice or their triumph.

Their unwavering faith in God even in the face of death is a testament that they totally relied on or depended on God, which gave them contentment.

Sometimes, though we have ability and strength, God wants us to just depend on Him to achieve success or victory. We see this in the book of Joshua. When Joshua came up against Jericho's stronghold, he didn't rush in to fight; instead, he asked God what to do. The story in Joshua 6 shows how he listened to God and followed all the steps necessary to win the battle. He told them to go around the city quietly every day for seven days. Seven priests walked ahead of the priests carrying the ark of the covenant, blowing on ram's horn trumpets. On the seventh day, they travelled seven times around the city before Joshua told the people to scream! They took the city once the city wall collapsed. When God commanded him to undertake something as absurd as a combat strategy, he obeyed God to the letter, aided the people in cooperating, and they won the fight.

The Children of Israel lost a fight to the small city of Ai after they won at Jericho. Because of greed and lust, some of the first fruits from Jericho were kept from God, which was against what God had told them to do. Achan took some of the goods and put them in his tent. Because there was sin in the Israelite camp, the people of Ai killed some Israelites, and the people's hearts "melted and became as water."

Joshua was so happy about winning that he forgot to ask God what to do about the city of Ai. Instead, he sent his men there to look around and report back to him. He took their advice instead of asking God what to do, which led to the deaths of 36 people.

Joshua got down on his knees and cried out to God. God told Joshua where the sin had come from. God woke him up when he showed him what had happened. When Joshua asked Achan what he had done wrong, he admitted it. He and his whole family were then stoned to death and burned. The things he did because of his greed hurt the whole town and cost him and his family their lives.

After Joshua dealt with the mistake and asked God what to do, the people got back on their feet and were able to attack the city of Ai by surprise. They didn't get boastful about their win. Instead, Joshua had them worship and make sacrifices, and God's Word was shown to all of Israel.

## 2. Worldly Self-reliance

This kind of Self-reliance stems from pride and an overestimation of oneself. This kind of Self-reliance is a lie from the devil himself. He is described as a “deceiver, a liar, a thief and a murderer” who is very crafty.

Sarah, the wife of Abraham is a worthy example of this type of self-reliance. God had promised Abraham and Sarah a child but had not

told them when the child would be born. It was a period of waiting and most people don't like to wait. But it is through "faith and patience inherit the promises" (Heb. 6:12). Sarah was not concerned about the glory of God; her only goal was "that I may obtain children by her" (Gen.16:2). Perhaps there is a hint of disappointment with God and even blaming God when she says, "The Lord has restrained me from bearing." It has often been said



that God's delays are not God's denials, but Satan whispers to us "God is holding out on you! If He loved you, things would be different! Blame Him!"

Sarah clearly ignored the promise and depended on her own plans and efforts. She wanted to have a child soon. She didn't wait for God's timing. She thought she was self-reliant. She could take things into her own hands. And she urges Abraham to go with her maid Hagar so that she may bear a child for her. Genesis 16 records a painful detour that Abraham and Sarah made in their self-reliant walk that brought conflict not only into their home but also into the world.

The prophet Isaiah says that arrogant pride and self-sufficiency are particularly related to the denial of the authority and majesty of God in all spheres. We replace God's uniqueness with trust in human ingenuity or foreign gods (Is 2:11).

John Piper writes that "the most dangerous thing in the world is the sin of self-reliance and the stupor of worldliness."

**Three consequences of this kind of self-reliance**

1. Self-reliance leads to further sin.
2. Self-Reliance ultimately ends in defeat
3. Self-reliance leads to broken relationships.

**Self-reliance leads to further sin**

We see this language clearly as we look back to the account of Jonah. Instead of going to Nineveh, Jonah "got up to flee from the Lord's presence. He went down to Joppa and found a ship going to Tarshish. He paid the fare and went down into it to go with them to Tarshish, from the Lord's presence." (Jonah 1:3) Then, as this ship was on the sea and the violent storm was whirling about them, it says this about Jonah: "Meanwhile, Jonah had gone down to the lowest part of the vessel and had stretched out and fallen into a deep sleep." (Jonah 1:5) Jonah's egoism and self-reliance led to further sin.

**Self-Reliance ultimately ends in defeat**

It is natural for men to assume

that self-reliance is the key to success in life. After all, we tend to have a high opinion of our ability to handle things by ourselves. But self-reliance can only take you so far. If you were God on the other hand, self-reliance would get the job done every time. You would be indestructible. But since you and I are not God, we are neither invincible nor unstoppable. We all have limitations. We all have shortcomings. We all have sin. And this is why self-reliance is not the be-all and end-all it purports to be.

### Self-reliance leads to broken relationships

Self-Reliance causes separation, as seen in the following verse: "But your iniquities have separated between you and your God, and your sins have hidden his face from you, that he will not hear" (Isaiah 59:2). Sin draws us away from the God of life, the source of power that makes us alive. God is within you and me. That is why we rise from the dust where we came from. When we sin, we drive away God's presence in us.

## Conclusion

Believe it or not, worldly self-reliance ultimately ends in defeat since it is filled with pride, arrogance, and boasting.

As creatures that God created, we have limited strength and rely on Him. We are not infinite, like God. And we are not self-sufficient like God. One of the biggest lies of our time is that we only need ourselves, and that we only need God sometimes.

We should give ourselves over to God because our spiritual and physical lives depend on Him. Through prayer, we should be honest with God about what we need and believe that He will take care of us based on His love and wisdom. We should thank God for always making sure we have what we need.

Our need for physical rest points to our need for spiritual rest (Ps 4:8). And our need for physical food points to our need for spiritual food (Jn 6:51). We must serve God with our whole hearts, for he has called us from before the foundations of the world and has blessed us with all spiritual blessings in Christ. All things are under our feet and God gives us the strategies and the victories. In him, we have rest. God bless you!

## Resources

1. Reset - David Murray

2. Disappointment with God – Philip Yancy

**- Yella Swamy Kathy**
UESI-TS EC Member,
Bowenpally Zone.



# సెల్ఫ్ రిలయన్స్

సెల్ఫ్ రిలయన్స్ (స్వీయ నమ్మకం) అనేది ఈ 20వ శతాబ్దంలో డిజిటల్ టెక్నాలజి యుగంలో, సానుకూలంగా కన్పించినా ఈ నిర్ణయం వల్ల ఎంత మంది యువకులు, విద్యార్థినీ విద్యార్థులు సొంత ఆలోచన, సామాజిక మాధ్యమాల ద్వారా నష్టాలను చవిచూస్తున్నారు. సెల్ఫ్ రిలయన్స్ వలన స్వల్పకాలిక సంతోషం కల్గినప్పటికి శాశ్వత ఫలితం లేకపోవడం వల్ల వారి ఆనందం ఆవిరైపోయి, మన ఆలోచనలకు, విశ్వాసాలకు పరిమితి ఉంటుందని అంగీకరించడానికి ఇష్టపడాలి.

**సెల్ఫ్ రిలయన్స్ అంటే ఏమిటి?**

సెల్ఫ్ రిలయన్స్ అనేది "దేవునిపై, దేవుని వాక్యంపై, ఇతరుల పై కాకుండా వారి సొంత సామర్థ్యాలు, జ్ఞానం, వనరులపై ఆధారపడటం" అని నిర్వహించబడుతుంది.

డిజిటల్ టెక్నాలజి యుగంలో దేవునిపై ఆధారపడడం కంటే సొంత జ్ఞానం, వనరులపై లేదా వారి సామార్థ్యాలపై ఆధారపడడం కొన్నిసార్లు సురక్షితమైనదిగా, తేలికగా, సౌకర్యవంతంగా కన్పిస్తుంది. ఈ తరం విద్యార్థులు వారి ఆలోచనలకు పరిమితి ఉందని గ్రహించరు. యేసు వారిని చూచి " మనష్యులు చేయలేనివి కొన్ని ఉన్నాయి. కానీ దేవుడు. ఏదైనా చేయగలడు" అని అన్నాడు (మార్కు 10:27). మనం క్రీస్తులో జీవించినట్లుయితే ఆయనే మనకు సమస్తం మరియు పరిశుద్ధాత్మ మనలను నడిపిస్తాడు (ఎఫెసి 3:16-20).

**సెల్ఫ్ రిలయన్స్ ఒంటరితనానికి దారితీస్తుంది.**

సెల్ఫ్ రిలయన్స్ అనేది మనలను మనం ఎక్కువగా అంచనా వేసుకోవడం వలన అహంకారం కలుగజేసి దేవుని నుండి దూరం చేసి అవిశ్వాసం, సందేహం వైపు మన జీవితాలను నడిపిస్తాయి. తద్వారా సెల్ఫ్ రిలయన్స్ సానుకులంగా కనబడినా ప్రతికూల పరిణామాలను కూడా కలిగి ఉంటుంది. ఫలితంగా, నిరాశ, నిశ్పృహలతో స్థిరత్వం, సమాధనం లేక జీవిస్తారు.

మనం దేవుని విశ్వసించినా కూడా స్వీయ నమ్మకం కలిగి జీవిస్తే అత్యంత అవసరమైన పరిస్థితులలో ఆయన మనలను విడిచిపెట్టాడనే భావన సెల్ఫ్ రిలయన్స్ వలన కల్గుతుంది. ఇది ఒక రకమైన ప్రమాదంగా మారి మనిషిని ఒంటరితనానికి దారితీస్తుంది.

**సెల్ఫ్ రిలయన్స్ ఇతర శోధనల వంటిదే**

అబద్ధికుడు, అపవాది అయిన సాతాను స్థాయికి మించి మన మీద మనకు నమ్మకాన్ని కలుగజేసి దేవుని వాక్యాన్ని మన హృదయాల నుండి తీసివేసి మన విశ్వాస జీవితాలను ఉక్కిరిబిక్కిరి చేస్తాడు (ప్రకటన 12:10). సాతాను మాటలను నమ్మి ప్రతికూల పరిస్థితులకు మనలను మనం సొంత నిర్ణయాలను ఏర్పాటు చేసుకుంటాం. సెల్ఫ్ రిలయన్స్ అనేది ఒక భౌతికవాదం, డబ్బు, సెక్స్, హెూదా, ప్రదర్శన ద్వారా స్వల్పకాల ఆనందాన్ని పొందేలా చేస్తుంది. అంతేకాకుండా, దేవునితో ఉన్న మన సంబంధాన్ని ఈ సమాజం వైపు, కులతత్వం, సోషల్ మీడియా, డిజిటల్ గేమ్స్, మితిమీరిన పనులు, చెడు వ్యసనాల

వైపు మనలను మళ్ళింపచేసి మన జీవితాలను అధ్వాన్నమైన స్థితిలోకి తీసుకు వెళ్తుంది. ఇంకా ఇతర శోధనల మాదిరిగానే సెల్ఫ్ రిలయన్స్ నియంత్రణలేని జీవితానికి దారితీస్తుంది.

"నా మనసు ఇంకను జ్ఞానము అనుసరించుచుండగా అకాశము క్రింద తాము బ్రతుకుకాలమంతయు మనుష్యులు ఏమి చేసి మేలు అనుభవింతురో చూడవలెనని..." (ప్రసంగి 2:3) ప్రకారం మనం అమితమైన విశ్వాసం (సెల్ఫ్ రిలయన్స్)తో దేవుని వాక్యాన్ని నమ్మి ఆయనపై ఆధారపడకపోతే ప్రమాదమని గ్రహించి అపరిమితమైన యేసు క్రీస్తుపై ఆధారపడితే మనలోని శూన్యతను తొలిగించి శాంతి, సమాధానం, శాశ్వత ఆనందం, సంతృప్తినిస్తాడు. మనం ఒంటరి కాదని మనం ఆయన చేత ప్రేమించబడి ఆయన మనలను ఏవి ఎడబాపనేరవని ధైర్యంగా ఉందాం (రోమా 8:38-39).

## సెల్ఫ్ రిలయన్స్ వల్ల కలిగే నష్టాలు

1. సెల్ఫ్ రిలయన్స్ మరో అర్థం స్వావలంబన. స్వావలంబన కూడా కొన్నిసార్లు మనలను నిస్సహాయులుగా చేస్తుంది.
2. మనలను నమ్మకద్రోహులుగా చేస్తుంది.
3. మనలను అవిశ్వాసులుగా మారుస్తుంది
4. మన జీవితాలను పాపం వైపు మళ్ళిస్తుంది.

ఉదాహరణకు, ఆదాము, అవ్వ సర్పం మాటలను నమ్మి జీవవృక్షం చెట్టు గురించి దేవుడు ఏమి చెప్పాడో వాటిని అనుమానించేటట్టు చేసింది. వారు దేవుని సూచనలను అనుసరించకుండా జీవవృక్ష ఫలం తినాలని స్వయం నిర్ణయంతో వ్యవహరించారు (ఆది 3:4-5). తద్వారా దేవుడు వారిని క్రమశిక్షణలో పెట్టి ఈ లోకంలోకి ప్రవేశపెట్టినాడు.


అలాగే, దేవునికి మానవునికి మధ్య ఉన్న సంబంధం మారిపోయింది. కావున మన సొంత నిర్ణయాల వల్ల లేదా స్వీయ నమ్మకం వల్ల మనం దేవుని మీద ఆధారపడక మనపై మనం ఆధారపడి దేవునితో ఉన్న సంబంధం నష్టపరచుకోక, ఆయనతో మనకున్న సంబంధాన్ని కొనసాగించుచు ఆయన కొరకు జీవించుదాం.

## ముగింపు

యెషయా 55:8-9 ప్రకారం "నా తలంపులు నీ తలంపులు వంటివి కావు" అని ప్రభువు చెప్పినట్టు మనం స్వీయ నమ్మకం వలన మనకు పరిమితులుంటాయనని గ్రహించి మన సొంత శక్తిపై. బలంపై ఆధారపడక దేవునిపై, ఆయన వాక్యంపై ఆధారపడాలి. యోహాను 15:5 ప్రకారం "ఆయనకు వేరుగా ఉండి ఏమి చేయలేం" అని గ్రహించాలి. జీవితంలో స్వయం సమృద్ధిగా, స్వతంత్రంగా ఉండటానికి ప్రయత్నించాలనేది మంచిదే, కానీ ఒక విశ్వాసిగా మనపై మనం ఆధారపడడం ద్వారా ఆందోళనలలో చిక్కుకోవడం చాలా సులభం. కాబట్టి, మనం ఆయనపై నమ్మకం ఉంచి మనకు అవసరమైనప్పుడు ఆయన మనకు సహాయం చేస్తాడని నమ్మాలి. ప్రతిదీ కూడా దేవుని చిత్తంలోనే జరుగుతుందని మనం అర్థం చేసుకోవడం ప్రారంభిస్తే మొదట్లో భయంగా అనిపించినా, మరింతగా దేవునిపై ఆధారపడతాము. దేవునిపై విశ్వాసముంచడం, ఆధారపడడం బలహీనత కాదు కాని బలానికి సంకేతమని గుర్తుంచుకోవాలి.

మనం ఆయనపై నమ్మకం ఉంచినప్పుడు, మనకు ఎదురయ్యే ఏవైనా అడ్డంకులను అధిగమించ గలుగుతాం మరియు ఒక ఉద్దేశ్యంతో అర్థవంతంగా జీవించగలుగుతాము. ఆయన సిలువను ఎత్తుకొని ఈ లోకంలో ఆయనకు సాక్షిగా కళాశాలల్లో, హాస్టల్స్‌లో, చదువులలో, కుటుంబాలలో, ఉద్యోగాలలో, సహవాసంలో సొంత ఆలోచనలతో కాక ఆయన వాక్యానికి విధేయులమై జీవించడానికి తీర్మానం చేసుకోవాలి. కాబట్టి మనల్ని మార్గనిర్దేశం చేయడానికి, రక్షించడానికి, మన కొరకు నిత్యం విజ్ఞాపన చేసే దేవుడెల్లప్పుడూ మనతో ఉండగా దేవునిపై ఆధారపడడం నేర్చుకుందాం.

– ఆర్. వినయ్ కుమార్,
టీచర్, కామారెడ్డి.
వీరు వెస్ట్ తెలంగాణ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఉంటున్నారు.



# Role of Veterans in UESI

Who is a veteran? Am I a veteran? Generally, the word veteran is used for people who have retired from the USA Army or in that sense, from a défence service in any country. Then!!!

The word elders or elderly brothers or sisters is more common in the parlance of Christian ministry. The Bible says that the elders not only lead by teaching the Word but also by obeying Christ and being models for Christian maturity. They are to not only keep a close watch on their doctrine but also on themselves and their families (1 Tim. 3:2-7; 4:12, 16; Titus 1:6-9). The Proverb says, The lips of the wise spread knowledge (Proverb 15:7). Wisdom comes through understanding the Word of God and through personal experience in walking with God as well.

Many of us in UESI are now in our mid-fifties, sixties or seventies and a few may be octogenarians or even more. Should we still hold all important posts and powers in our hands?. Or should we take a back seat and allow young leaders to lead the UESI ministry? Should we allow our young brothers and sisters to work freely to take the ministry further or should we keep them under our strong grip? What should be our role in UESI? Should we feel redundant because we are not called for committee meetings or people do not consult us frequently? Opinions may vary and it may not add any benefit to spend time on that discourse.

The wisest person in the Bible (Ecclesiastes 3:1) says, ‘There is a time for everything, and a season for every activity under the heavens’. In our youth, God has used us in wonderful ways for students' ministry. But as we grow older, we as law of nature, may not be able to connect with the youth as we used to do in the past. Young students may be more friendly to younger graduates who are in their thirties or early forties. How do we respond to these changes? From the political world, two veterans may throw some light on it. The late Nelson Mandela and the late Robert Mugabe were freedom fighters for their countries, South Africa and Zimbabwe, respectively. Both became the first heads of state in their respective countries after a long freedom struggle. Mr. Mugabe became head of state of Zimbabwe in 1980 and continued for 37

years until he was forced to step down in a disgraceful manner at the age of 93.

Mr. Mandela set a wonderful example by stepping down after his first term of five years on his own. Mandela led the famous process of reconciliation between Blacks and Whites in South Africa, which saved his country from bloodshed that was seemingly inevitable in the beginning. This was not so with Mr. Mugabe. After 20 years of reign, he provoked a bloody civil war in Zimbabwe to retain his power.

For those who have played a pivotal role in Christian ministry during their youth, a more appropriate job would now be to help the younger generation by being servant leaders in the ministry. In this small write-up I would like to spell out a few things that we as elders can always do to make ourselves more useful for the UESI ministry.

For those who have played a pivotal role in Christian ministry during their youth, more appropriate job would now be to· help younger generation by being the servant leaders in the ministry.

1. To my mind, the most important ministry the elderly graduate can do without being retired is to continue to minister to young graduates and students through group bible studies, individual counselling wherever possible and shaping the lives of Timothy and Titus and so on. Ministering as Bible teacher or guide to small groups regularly is an unenviable task that requires lots of our energy, time, and other investments and sacrifices. (Titus 1:6-11).
2. Let us not stop giving generously to UESI ministry just because we are no longer holding any portfolio. We must continue to support the ministry regularly until our deaths, as per the ability given by the Lord.
3. Let us strive to build and maintain unity within the ministry. Instead of fault finders, we must be peacemakers, encouraging the young minds through gentle teaching, counselling and admonition with love and empathy (Phil 2:1-5).
4. Let us not waste our time making groups within the ministry to play the role of arbitrators. Paul worked for three years in the Church of Ephesus and then handed over the ministry to the local elders (Acts 20:17-38). We must denounce ourselves so that God alone can be exalted.
5. Be patient with the young leaders. Let us not forget that we also made many mistakes in our youth, yet our elders behaved lovingly and patiently with us. The song writer Joel Hemphillaptly puts it, 'God is still working on me'. Are we ready to work with the younger graduates in the same way?
6. Finally, let us be available when younger people need us in their struggles. They need our time and presence to overcome their difficult times. This may not be noticed or recognised by the larger groups. Nevertheless, God will reward His children on His day.

May God use us more meaningfully for His glory.

**- Himadri Sinha**

He is Professor and Dean SDS at IIHMR University, Jaipur. He is also former president of UESI during 2016-20 and NEGF Chairperson during 2010-14.



# రెవ. డా.జాన్ క్రిస్టియన్ ఫ్రెడరిక్ హయ్యర్

## (1793-1873)

**అమెరికాలోని పెన్సిల్వేనియా నుండి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన మొదటి లూథరన్ మిషనరీ**

క్రీస్తుశకం మొదటి శతాబ్దంలోనే క్రైస్తవ్యం భారతదేశంలో ప్రవేశించినా, 19వ శతాబ్దం వరకు అంతగా వ్యాప్తి చెందలేదు. అమెరికాలోని లూథరన్ సంఘం యొక్క ఆధ్వర్యంలో పెన్సిల్వేనియాకు చెందిన ఒక మిషనరీ తన దేశం నుండి క్రీ.శ. 1841 అక్టోబరు 15వ తారీఖున బోస్టన్ రేవు నుండి బయలుదేరాడు. అతడు బ్రెన్డ అను ఓడలో ప్రయాణం చేసి శ్రీలంక మీదుగా మద్రాసు, నెల్లూరు, ఒంగోలు, బాపట్ల మీదుగా క్రీ.శ.1842 జూలై 31న గుంటూరు పట్టణం చేరి సువార్త ప్రకటన ప్రారంభించాడు. ఆ మహనీయుడే 'ఫాదర్ హయ్యర్' అని పిలువబడే జాన్ క్రిష్టియన్ ఫ్రెడరిక్ హయ్యర్.

**బాల్యము-విద్యాభ్యాసము**

హయ్యర్ జర్మనీలోని హెల్మ్ స్టెడ్ (Helmstedt) గ్రామంలో 1793 జూలై 10న జాన్ హెన్రిచ్ మరియు సోఫీజోనా వ్యాగ్నెర్ హయ్యర్లకు రెండవ కుమారుడుగా జన్మించాడు. తల్లిదండ్రులు హయ్యరును దేవుని పట్ల భయభక్తులతో పెంచారు. క్రైస్తవ క్రమశిక్షణలో పెరుగుచున్న హయ్యరు తన మూడేండ్ల ప్రాయములో (1796) పాఠశాల విద్యను ప్రారంభించాడు. హయ్యర్‌కు పదమూడేండ్ల ప్రాయంలో (1806) జర్మనీ దేశమును నెపోలియన్ సైనికులు స్వాధీనపరచుకొనడం, అతని సైనికులు హయ్యర్‌ను దుబాసిగ (translator) నియమించుకొనడం జరిగింది. ఫ్రెంచివారు తమ సైన్యములో హయ్యర్‌ను కలుపుకొందురను భయముతో అతని తల్లిదండ్రులు అతనిని అమెరికాలోని ఫిలదెల్ఫియా పట్టణమందున్న అతని పినతండ్రి యొద్దకు 1807లో పంపించారు. అక్కడ డీకన్‌గాను, సండేస్కూలు, క్వయిర్‌లోను సుశిక్షితుడయ్యాడు. పాస్టరు కావాలనే ధ్యేయముతో తన పదిహేడవ యేట (1810) హయ్యర్ ఐదు సంవత్సరములు (1810-1815) వేదాంత విద్యను అభ్యసించాడు. అతడు మార్చి 1815లో తన స్వదేశమైన జర్మనీకి తిరిగివచ్చాడు.

వేదాంత విద్యనభ్యసించిన తమ ఊరి వాడైన హయ్యర్ అమెరికా నుండి తిరిగివచ్చి తమ దేవాలయంలో దైవ వర్తమానము నందించుచున్నాడను విషయము తెలిసికొనిన రెండు వేలమంది హెల్మ్‌స్టెడ్

గ్రామస్థులు అతని ప్రసంగము వినుటకువచ్చారు. అతడు 1815లో మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉత్తీర్ణుడయ్యాడు. దైవభక్తికి, మంచితనమునకు ప్రతీకయైన తన తల్లి తన 57వ యేట(1815) మరణించుట అతనిని కృంగ దీసింది. మరుసటి సంవత్సరం (1816) అమెరికాకు తిరిగి వెళ్లిన హయ్యర్ 1817లో పెన్సిల్వేనియా మినిస్టీరియంలో చేరి, సువార్తను ప్రకటించు ఉపదేశికునిగా లైసెన్సు పొందాడు.

### మిషనరీగా భారతదేశానికి హయ్యర్

1818లో మేరిలాండ్ రాష్ట్రములోని కంబర్లాండ్ ప్యారిష్‌లో సేవ ప్రారంభించాడు హయ్యర్. 80 మైళ్ల పొడవు. 30 మైళ్ల వెడల్పు కలిగి, అతి విశాలమైన ఈ ప్యారిష్‌లో ఆరు సంవత్సరములు ఘనమైన సేవను చేశాడు. 1819లో మేరీ (వెబ్) గాష్‌ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఆరుగురు సంతానము. 1839లో హయ్యర్ సతీమణి మరణించింది. 1840లో హయ్యర్‌ను ఇండియాకు తమ ప్రథమ మిషనరీగా పంపుటకు అమెరికా లూథరన్ సంఘము తీర్మానించింది. దానికి హయ్యర్ అంగీకరించాడు. తల్లిలేని బిడ్డలను వదలి మనదేశమునకు వచ్చిన హయ్యర్ గారి త్యాగము ఎంతో గొప్పది.

హయ్యర్ ఇండియానా, పెన్సిల్ వేనియా, మిస్సోరి, ఇల్లినాయిస్‌లలో గొప్ప సేవ చేసాడు. 1840-41లో బాల్టిమోర్ నందు వైద్యశాస్త్రమును అభ్యసించాడు. 1841లో ఫిలదెల్ఫియాలోని సెయింట్ పాల్స్ చర్చికి అధినేతగా సేవలనందించాడు. అదే సంవత్సరం బోస్టన్ వెళ్ళి, 1842లో భారతదేశంలోని ట్యుటికూరన్, పలమకోట, మధుర, మద్రాసు, ఒంగోలు, బాపట్ల మీదుగా హయ్యరు జూలై 31న గుంటూరు పట్టణము చేరుకున్నాడు. ఇది (ది బర్త్ డే ఆఫ్ ది అమెరికన్ లూథరన్ మిషన్ ఇన్ ఇండియా) ఒక చారిత్రక సంఘటనగా పిలువబడుచున్నది.

### తెలుగునాట హయ్యర్ పరిచర్య

మద్రాసు నుండి బకింగ్‌హామ్ కెనాలు ద్వారా ప్రయాణమై బాపట్ల చేరాడు. అక్కడ రెండు తాడిచెట్లకు తాడుకట్టి ఆ తాడుపై రాత్రంతా నివసిస్తూ సువార్త ప్రకటన చేయడం ఆయన సేవలోని ఆత్మీయ దృక్పథము. వాతావరణము, ఆహార భాషా వ్యవహారములలోని వ్యత్యాసములను లెక్క చేయక, భారతీయులు, మరీ ముఖ్యంగా ఆంధ్రుల రక్షణను గూర్చి ఆసక్తి కలిగి వుండేవాడు. ఆనాడు ఈస్టు ఇండియా కంపెనీవారికి చెందిన గుంటూరు జిల్లా కలెక్టరు హెన్రీ స్టోక్స్ దొరగారి బంగ్లాలో నివాసం చేస్తూ గుంటూరులో సువార్త, విద్యా సేవలను ప్రారంభించాడు. కలెక్టర్ స్టోక్స్ ఇంగ్లాండు దేశంలో ఒక పాస్టరు గారి కుమారుడైనందున, క్రైస్తవ మత విశ్వాసంలోను, భక్తియందును పెరిగినందున హయ్యర్ గారి సువార్త సేవకు సహకరించి ప్రోత్సహించాడు. ఫాదర్ హయ్యర్ గుంటూరులో అడుగుపెట్టిన దినమైన జూలై 31,1842 (ఆదివారం) 'సువార్త దినము' గాను 'ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం' యొక్క పుట్టుక దినముగా నేటికీ ఆచరింపబడుట విశేషం.

అప్పటికే జిల్లా కలెక్టరు, జిల్లా జడ్జి, ఇంగ్లీషు ఆఫీసర్లు, వారి భార్యలు స్థాపించి పోషించుచున్న ఇంగ్లీషు తెలుగు (ఆంగ్లో వర్నాక్యులర్) స్కూలను హయ్యరు గారికి అప్పగించారు. కలెక్టరు బంగళాలో బసచేసిన హయ్యరు ఆరు నెలలకే మరి మూడు పాఠశాలలను స్థాపించాడు. అందులో రెండు పాఠశాలలు బాలికల కొరకు స్థాపించాడు. 1842 నవంబరు నెలలో గుంటూరు నందు ప్రారంభించిన ప్రథమ బాలికల పాఠశాలలో 15 మంది విద్యార్థినీలు చేరుట ఆనాటి సాంఘిక పరిస్థితులలో గొప్ప విశేషము. స్త్రీ విద్య ఆవశ్యకతను అనగా "ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు" అను ప్రబోధమును హయ్యర్ గారు ఆనాడే గురించారు. 1844 జూన్ 30న ప్రస్తుతము 'గన్ కాంపౌండ్' పేరుతో వ్యవహరింపబడుచున్న స్థలమును కలెక్టర్ స్టోక్స్ గారు హయ్యరు గారికి స్వాధీనము చేసారు. అదే స్థలములో నిర్మితమైన మొదటి భవనము "ప్రొఫెట్ రూమ్" (ప్రవక్త మందిరము) అను పేరిట ప్రతిష్ఠించబడింది. క్రైస్తవులైన ప్రభుత్వాధికారులు తమ హోదాలను పలుకుబడిని ఉపయోగించి క్రైస్తవ సేవకు అవసరమైన నిధులను, వనరులను చట్ట ప్రకారము సకూర్చుటలో సహాయపడవలెనని స్టోక్స్ గారి జీవితము బోధించుచున్నది. అప్పటి వరకు కలెక్టరు బంగళా ఆవరణములో నిర్వహింపబడుచున్న ఇంగ్లీషు -తెలుగు పాఠశాల గన్ కాంపౌండ్‌లోనికి మార్చబడినది. ఈ ఆవరణములోని బంగళాలో ఒక భాగము హయ్యరు గారి నివాసమునకును, మరియొక భాగము పాఠశాలకును కేటాయించబడినది. క్రమ క్రమముగా ప్రత్తిపాడు, నల్లపాడు, కొత్తపేట, మంగళగిరిలలో పాఠశాలలను స్థాపించారు.

అప్పటి ఆంధ్రుల దైన్యస్థితిని గుర్తించి తన 54వ ఏట అనగా 1847 మేరి లాండ్ యూనివర్సిటీ

నుండి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ డిగ్రీ పుచ్చుకొని వైద్యపరమైన సేవ ద్వారా కూడ సమాజ సేవల కొరకు పాటుపడ్డారు ఫాదర్ హయ్యర్. కలెక్టర్ స్టోక్స్ గారి నివాస ఆవరణములో హయ్యరు గారు ప్రవేశించిన మొదటి ఆదివారము అనగా ఆగస్టు 8, 1842న జరిగిన ఆరాధన, ప్రార్థన కార్యక్రమము ద్వారా లూథరన్ సంఘము స్థాపించబడింది. ఈ సంఘ స్థాపన రోజున ఒక బాప్టిస్టు మిషనరీ, ఒక లండన్ మిషనరీ గుంటూరులో జరిగిన ఈ ఆరాధనలో పాల్గొనుట జరిగినది. సంఘములో సభ్యులు, ఆంగ్లేయ అధికారులు, వారి నౌకర్లు, తమిళ క్రైస్తవులు. ఆంగ్లికన్ చర్చి మెంబర్లు సంఘంలో బాప్టిస్టు మిషనరీ, లండన్ మిషనరీల సహకారంతో హయ్యరు గారు లూథరన్ సంఘమును స్థాపించారు.

## పరిచర్య విస్తరణ

క్రీ.శ. 1844లో వేంబర్గ్‌లోని నార్తు జర్మనీ మిషనరీ సొసైటీవారు లూయిస్ పి.మానో వ్యాలెట్ అను మిషనరీని తెలుగునాడులో రెండవ ఇవాంజిలికల్ లూథరన్ మిషనును స్థాపించుటకు పంపించారు. ఫాదర్ హయ్యర్‌తో పాటు రాజమండ్రిలోని ధవళేశ్వరమందు గొప్ప ఆనకట్టను కట్టుచున్న ఇంజనీరైన సర్ ఆర్థర్ కాటన్ దొరగారు ఇతర దొరలు అందించిన ప్రోత్సాహంతో వ్యాలెట్ దొరగారు రాజమండ్రిలో సువార్త పనిని ప్రారంభించారు.

1927వ సంవత్సరములో ఈ మిషను 'ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చి' గా జాతీయతను సంతరించుకొనినది. అనగా 1842 నుండి 1927 వరకు మిషను పేరుతో కొనసాగిన క్రైస్తవ సేవ 1927 నుండి సంఘ (చర్చి) సేవగా మారినది. 1952 నాటికి ఈ సంఘము పూర్తిగా ఇండియా క్రైస్తవుల నాయకత్వములో కొనసాగుటకు విదేశీ మిషనరీలు అంగీకరించిరి.

## ఫాదర్ హయ్యర్ సేవా విధానము

ప్రతి ఉదయము హయ్యర్ పాటలు పాడి, బైబిలు చదివి, వాక్యోపదేశము చేసిన అనంతరము బీద సాదలకు దాన ధర్మములు చేసేవారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులచే 115వ దావీదు కీర్తన, లూకా 2:8-20, యోహాను 4:21-26 మొదలగు వాక్యములను ఆంగ్లములోను, తెలుగులోను ఉదయారాధనకు ముందు కంఠత చెప్పించేవారు. ఆయనకు అత్యంత ప్రాముఖ్య అంశము హబక్కూకు 2:20. మొదటి సంవత్సరములో ఏడుగురు అన్యులకు బాప్తీస్మమిచ్చి, ప్రభు రాత్రి భోజనము కూడా ఆచరించిరి. గమనించవలసిన ఒక సంఘటన ఏదనగా ఒక స్త్రీ బాప్తీస్మమిమ్మని అడుగగా, ఇందుకు నీ భర్త అనుమతి గలదాయని అడిగెనట. అందుకామె అతడు విశ్వసించలేదు అని సమాధానమిచ్చినదట. అందుకు ఫాదర్ హయ్యర్ నీ జీవితం ద్వారా నీ భర్తను క్రీస్తు వద్దకు నడిపించి నీతో అతడును బాప్తీస్మం పొందాలని ఆశించినప్పుడు నీవు బాప్తీస్మం పొందుటకు ప్రయత్నించుము అన్నాడట. మొదటి సంవత్సరములోనే హయ్యర్ గారి మిషనరీ పని యొక్క ఫలితములు కనిపించాయి. అందుచేతనే ఆయనను 'తండ్రి' అని పిలిచేవారు.

స్వదేశము నుండి చాలినంత ధనము రాకపోయినను హయ్యర్ గారు గుంటూరులోని ఆంగ్లేయ అధికారుల యొద్ద విరాళములు సేకరించి సువార్త, పాఠశాల పనిని జాగ్రత్తగా జరిగించాడు. ఈ పరిస్థితులలో 1843లో వాల్టర్ గన్ దంపతులు గుంటూరులో రెండవ మిషనరీలుగా పని ప్రారంభించారు. మిషనరీ పని ఒక స్థాయికి రాకముందే 5-7-1851న గన్ దొరగారు అకాల మరణము పాలైనారు. ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చి సేవలో మరణించిన మొదటి మిషనరీ వాల్టర్ గన్ దొరగారు (Rev. Walter Gun). గన్ గారు మరణించిన తరువాత ఆయన భార్య పాఠశాల పనిలో తోడ్పడి హయ్యర్‌కు చాలా సహాయాన్ని అందించారు. హయ్యరు తన పనిని గుంటూరు, గుంటూరు పరిసర ప్రాంతములకు మాత్రమే పరిమితము చేయక కలెక్టర్ స్టోక్స్ గారి ప్రోత్సాహముతో పల్నాడు తాలుకాలోని గురజాల గ్రామములో పనిని ప్రారంభించారు. ఆ తరువాత పోలేపల్లి, వెల్దుర్తి, మాచర్ల, కొలగొట్ల మొదలగు గ్రామములలో సువార్త సేవను హయ్యర్ ప్రారంభించారు. కలెక్టర్ స్టోక్స్ గారి సహకారముతో గురజాలను స్థానముగా చేసికొని అక్కడ ఒక ఆశ్రమమును, బోర్డింగ్‌ను స్థాపించాడు. శని, ఆదివారములలో క్రైస్తవులు హయ్యర్ గారి బంగళాకు వచ్చేవారు. వారికి భోజన యేర్పాట్లు చేసిన పిదప వారికి వాక్యమును బోధించేవారు. యేసుక్రీస్తును గూర్చి బోధించుచున్నందున గురజాలలో పాఠశాల పనిని నిరోధించారు. ఆశ్చర్యమేమనగా గురజాలలో ఒక లూథరన్ పాఠశాల గాని, నూరు సంవత్సరముల వరకు ఒక క్రమబద్ధమైన సంఘముగాని ఏర్పాటు కాలేదు.

హయ్యర్ గారు గుంటూరు గురజా ప్రాంతములలో సేవ ముగించుకొని రాజమండ్రికి బదిలీ అయ్యారు.

రాజమండ్రి పరిసర ప్రాంతములలో క్రైస్తవ కుటుంబములను, క్రైస్తవ మతము స్వీకరించాలని ఇష్టపడే వారిని దర్శించి, ధవళేశ్వరము, పెదవేగి, గౌరీపట్నము, పేరవరము, మురమండ, జేగురుపాడు మొదలగు గ్రామములలో సంఘముల ను స్థాపించారు. మిషనరీలు జోసఫ్, పాలస్ అను ఇద్దరు కేటాకిస్టులు హయ్యర్ గారికి సహాయము చేసేవారు. గొప్ప ఇంజనీరుగా పేరుగాంచిన కాటన్ దొరగారు, ఇతర ఇంగ్లీషు అధికారులు హయ్యర్ గారి సేవకు ఆర్థిక సహాయము నందించి ప్రోత్సహించారు.

**ముగింపు**

క్రీ.శ. 1842వ సంవత్సరములో భారత దేశమునకు వచ్చిన హయ్యర్ గారు గుంటూరు, రాజమండ్రి ప్రాంతములలో దాదాపు 30 ఏండ్లు సేవ చేసారు. మరియొక విశేషమేమనగా 1847-48లో వాషింగ్టన్ విశ్వవిద్యాలయము నుండి యం.డి.పట్టాను పొందారు. మధ్య మధ్యలో అమెరి కా దేశానికి వెళ్ళి వస్తూ నిధులను సేకరించి ఇక్కడి సంఘమును వృద్ధి చేసారు. క్రీ.శ. 1871 జనవరి 31వ తేదీన కాకినాడ రేవు నుండి అమెరికాకు తిరిగి వెళ్ళిన హయ్యర్ 1873 నవంబరు 7వ తేదీన అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరమందు ప్రభువు నందు నిద్రించారు. ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘ వ్యవస్థాపకుడైన ఫాదర్ హయ్యర్ పట్టువీడని కర్మయోగి. వేలాది ఆత్మలను రక్షించిన ధృవతార. ఆయన త్యాగనిరతికి నీరాజనాలు.




క్రీ.శ. 1960వ సంవత్సరము నాటికి దాదాపు 250 మంది మిషనరీలు, వందలాది పాస్టర్లు, వేలాది మంది ఉపాధ్యాయులు పనిచేయుచు ఆంధ్ర సౌవార్తిక లూథరన్ సంఘమును అభి వృద్ధిచేసారు. వైద్యశాలలు, ఉన్నత పాఠశాలలు, పారిశ్రామిక పాఠశాలలు, అనాథ శరణాల యములు, ట్రైనింగ్ స్కూలులు, ఆంధ్రక్రైస్తవ కళాశాల మొదలగునవన్నియు మిషనరీల సేవా ఫలితములే.

ఈ దినాలలో మిషనరీలు స్థాపించిన పని అభివృద్ధి చెందుటకు బదులు క్రమక్రమంగా దిగజారుచున్నది. మిషనరీలు చేసిన సువార్త సేవ నేడు సన్నగిల్లింది. దీనికి ముఖ్య కారణం అమెరికా నుండి ధనము రాకపోవుట అని కొందరు భావిస్తారు. క్రీ. శ 1842-2023 మధ్య వ్యక్తి ఆదాయము అనూహ్యముగా పెరిగినది. కాని క్రైస్తవులలో దాతృత్వం పెరిగినదా అని ఆలోచించాలి. ఉన్న వనరులను సద్వినియోగము చేసికొనుచు, ఇతర వనరులను సమకూర్చ గలిగిన సంఘ శ్రేయోభిలాషులు, అంకితభావము కలిగిన క్రైస్తవులు కావాలి. క్రైస్తవుడైన ప్రతి వ్యక్తి సంఘాభి వృద్ధికి తోడ్పడాలి. వచ్చిన ప్రతి పైసా సక్రమముగా వినియోగించగలిగే, నమ్మకమైన గృహనిర్వాహకు లుండాలి. దేవుని భయము కలిగి, క్రీస్తు చూపించిన ప్రేమను కలిగిన వ్యక్తులు మాత్రమే మిషనరీ పనిచేయగలరు. ఆ సువార్త సేవ అవసరము ఎప్పుడును ఉన్నదే. కానీ ఆ పనిని చేయువారే అరుదు 'కోత విస్తారము - పనివారు కొద్దిమందే'. ప్రతి క్రైస్తవుడు క్రీస్తును పోలినడుచుకొనుట ద్వారా క్రైస్తవేతరులకు సువార్తను అందించాలి.

ఫాదర్ హయ్యర్ సంఘ క్షేమం కొరకు సువార్త ప్రకటన బాధ్యత నిర్వర్తిస్తూ దీకనుగా, సువార్త పరిచర్య ప్రారంభించి-సువార్త సేవకునిగా ఆంధ్రప్రదేశ మంతటను సువార్త పరిచర్యచేసి డాక్టరుగా వైద్య సేవలందించి, వైద్యశాలలను స్థాపించి, సాంఘిక సంక్షేమం కొరకు తన దగ్గర ఉన్న సొమ్ముతో పాఠశాలలను, అన్నార్తుల ఆకలి తీర్చడానికి గంజి కేంద్రాలను స్థాపించాడు. అనేకమందిని విద్యాధికులు గాను, సంఘ సంస్కర్తల ంగాను వైద్యాధికారులుగాను తర్ఫీదు యివ్వడానికి తన జీవితాంతము అనగా 60 సంవత్సరాలు పాస్టరుగా, 80 ఏండ్ల ప్రాయంలో కూడా ఆంధ్ర ఔన్నత్యం కొరకు పాటుపడిన ఫాదర్ హయ్యర్, తెలుగు క్రైస్తవ లోకానికి ఒక ధృవతారగా నిత్యమూ నిలచేవుంటారు.

'నీతి మార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రమువలె నిరంతరమును ప్రకాశించెదరు' (దాని 12:3)

(ఈ వ్యాసము రక్షణ సమాచార ప్రచురిత దినము: ఒక పరిశీలన - పాస్టర్ డేవిడ్ టి. లాజరస్ గారిచే రచించబడిన పరిశోధనాత్మక వ్యాసం నుండి తీసుకొనబడింది)

**- రూత్ వినయ్,**
ప్రగతినగర్, హైదరాబాద్

## గిద్యోను అన్న జీవితం ఆశీర్వాదకరం, ఆదర్శం...

మారుమూల గ్రామమైన తీలేరులో ఓ సాధారణ భయభక్తులు గల తల్లిదండ్రులకు జన్మించి 'గిద్యోను' అని పేరు పెట్టబడి బైబిల్లో చెప్పబడిన 'గిద్యోను' లాగా సంఘానికి, సహవాసానికి, సమాజానికి పరాక్రమశాలిగా, ప్రావీణ్యుడిగా, బలవంతుడిగా జీవించాడు.

యౌవ్వన దశలో మహబూబ్‌నగర్ ఇయులో చాలా చురుకైన పాత్ర పోషించి ఎంతోమందిని ప్రోత్సాహపరిచి జిల్లాలో జరిగే ప్రతి క్యాంపును తన భుజాన వేసుకొని దేవుని శ్రామికునిగా పనిచేశాడు.



ఇంట్లో పెద్దన్నగా తన తమ్ముళ్లను, చెల్లెళ్లను ఓ చిన్న అద్దె గృహంలో ఉంచి తాను చదువుకుంటూ తల్లి, తండ్రి పాత్ర పోషిస్తూ కుటుంబ బాధ్యత మోసాడు.

ఓ గ్రాడ్యుయేట్‌గా, స్టాఫ్‌గా నిస్వార్థంగా, నిరాడంబరంగా, నిక్కచ్చిగా, నిజాయితిగా, నమ్మకంగా, నవ్వుతూ దేవుని పొలములో/గృహంలో ఓ తోటమాలిగా, సేవకునిగా నిద్రహారాలు మాని పనిచేశాడు. భళా నమ్మకమైన దాసునిగా పిలువబడ్డాడు. దేవుని గృహం తన స్వంత గృహం కంటే గొప్పదని భావించి దేవుని గృహాన్ని నిర్మించాడు. దేవునికి మాత్రమే ఘనత తెచ్చే నైజం గిద్యోను అన్నది.

నేటి 'ఈ' తరానికి ఓ సాక్షిగా, మాదిరిగా, మచ్చుతునకగా జీవించి మనకు  మంచి 'వారసత్వాన్ని'ని అందించి జూన్ 6, 2023న ప్రభువు సన్నిధికి చేరాడు.

ఈ వారాసత్వాన్ని మనమందరం పునికి పుచ్చుకొని దేవుని పొలంలో, 'గిద్యోను' అన్నలాగా పనిచేద్దాం, జీవిద్దాం. వచ్చే తరానికి మాదిరిని కనుబరుద్దాం.

మీ సోదరుడు
ఏ.జె అనంద్‌రాజ్

## క్రీస్తు యేసు యోధుడా

గిద్యోను క్రీస్తు యేసు యోధుడా
క్రైస్తవ విద్యార్థుల సహోదరుడా!
నీవు ఎందరికో ధైర్యమిచ్చిన బంధువుడవు,
మరెందరినో ఆదరించిన ఆత్మీయుడవు!

నా లాంటి ఎందరికో
నీవు లేని రాంనగర్,
నీవు లేని భాగ్యనగర్,
నీవు లేని సిటీఆఫీస్,
నీవు లేని స్టడీసెంటర్,
బోసిపోయి చిన్నబోయాయ్!

పరులసేవ పసందుగా చేసావ్,
ప్రభువు కార్యాలలో ఎడతెగక తిరిగావ్!
కుటుంబ పోషణ రానురాను భారమైనా,
గుండెబలం దినదినం క్షీణించిన,
నవ్వుతూ పురిగొల్పుతూ,
అలుపెరుగని యోధునిలా,
అందరి తలలో నాలుకవై,
అందరి అవసరాలలో మంచి సమరయుడవై,
కరిగిపోయావే కొవ్వొత్తిలా!

నీవు చేసిన ప్రసంగాలు లేకపోయినా,
నీవు చెప్పిన బోధలు కొన్నే అయినా,
తెరవెనుక నీవు చేసిన పనులెన్నో
కళాఖండాలుగా మిగిలిపోయాయ్!

మొహమాటం నీ గుణం,
తగ్గింపు నీ నైజం!
పరోపకారమే నీకున్న అలవాటు,
పనుల పరంపరే  నీవు కొరుకున్న బాట ప్రతిరోజు!

కరోనా కాలంలో కష్ట సమయాలలో,
నాలాంటి ఎందరినో ఆదుకున్న ప్రభువు పంపిన దూతవు
నీవు!
సహోదరులను ప్రేమించటంలో నీ మాదిరి,
స్నేహితులను ఆదుకోవటంలో నీ త్యాగం,
మా అందరికి స్ఫూర్తిదాయకం!

– 37 సంవత్సరాలు క్రీస్తునందు సోదరునిగా నిన్నెరిగిన
ప్రసన్న కుమార్, కిర్గిజ్‌స్థాన్

కథానిక



# మల్టీ ట్యాలెంటెడ్

వాతావరణం చల్లబడింది. మబ్బులు పట్టి, ఆకాశం సూర్యుని దాచే ప్రయత్నంతో ఉంది. సూర్యున్ని పూర్తిగా దాచలేక, ఆకాశం పసుపు, కాషాయం కలగలసిన రంగులో వింతగా మెరుస్తూ ఆహ్లాదంగా ఉంది. దూరంగా ఉన్న మైదానంలో నెమళ్ళు తిరుగుతూ చల్లటి వాతావరణానికి పులకిస్తూ అరుస్తున్నాయి. ఈ వాతావరణం నెమళ్ళకే కాదు, టెర్రస్ మీద తిరుగుతూ ఒక పాటకు సంగీతము సమకూరుస్తున్న అరుణ్‌కు కూడా కలిసొచ్చినట్లుంది. తను ఉహించిన దాని కంటే మంచి సంగీతం సమకూర్చాడు. తనకు తానే శభాష్ రా! అరుణ్. ఈ మధ్య నువ్వు మల్టీ టాలెంటెడ్ పర్సన్ అవుతున్నావ్ అని తనను తానే మెచ్చుకున్నాడు.

అరుణ్ మంచి గాయకుడు, ఏ పాటకైనా గిటార్, కీబోర్డ్ వంటివి మంచిగా ప్లే చేస్తాడు. అంత మాత్రమే కాదు తాను రూపొందించిన మంచి సంగీతానికి మంచి లిరిక్స్ కూడా రాయగల సమర్థుడు. తను ఇయు స్టూడెంట్‌గా ఉన్నప్పుడు నేర్చుకున్న గీతావళి పాటలు, ఆ పాటలకు ఉన్న కార్డ్స్ వల్ల సులభంగా నేర్చుకోగలిగే వాడు, పాడగలిగేవాడు. క్యాంప్, కాన్ఫరెన్స్, గ్యాదరింగ్ ఏవైనా గానీ ఆ సింగింగ్ టీమ్‌ను లీడ్ చేయగల స్థాయిలో ఉండేవాడు. అరుణ్‌లోని టాలెంట్స్‌ను గమనించి గ్రాడ్యుయేట్‌గా ఉన్న విజయ్ అన్న ఎంతో ప్రోత్సాహించాడు, ఎంతో మోటివేషన్ చేశాడు. దేవుని, చదువును అశ్రద్ధ చేయవద్దని ఎంతగానో చెప్పాడు. అయితే, అరుణ్‌కు క్రమంగా దేవుని పైన, చదువు పైన శ్రద్ధ తగ్గింది. జీవితంలో బాగా రాణించాలన్నా, మంచి పేరు సంపాదించుకోవాలన్న చదువు ఒక్కటే మార్గం కాదని చదువును డిగ్రీతోనే సరిపెట్టుకున్నాడు. ఇయులోనే గాక బయట కూడా మంచి ఛాన్సెస్ రావడంతో పెద్ద పెద్ద వారితో పరిచయాలు ఏర్పడి, తన టాలెంట్స్‌కు మరింత మెరుగులు దిద్దుకున్నాడు. మరికాస్త నైపుణ్యం సాధించాడు.

మన జోన్ నుండి ట్రైకాన్ సింగింగ్ టీమ్‌కు నువ్వు వెళ్ళితే బాగుంటుందని విజయ్ అన్న ఫోన్ చేశాడు. చాలా బిజీగా ఉన్నానన్న అసలు కుదరదు అని ఈజీగా చెప్పాడు. తమ్ముడూ! నువ్వు ట్రైకాన్‌కు అటెండవడము లేదనే బాధ కంటే నువ్వు దేవునికి, ఆయన ఉద్దేశ్యాలకు దూరమవుతున్నావన్న బాధనే ఎక్కువగా ఉంది. టాలెంట్స్, స్కిల్స్ అనేవి కేవలము వాటిని ప్రదర్శించడం కోసమే అని లోకము భావిస్తుంది. నిజంగా టాలెంట్ అంటే మనమీ లోకంలో ఉన్నప్పుడు, దేవుని సేవించడానికే మన సామర్థ్యాలు, సమయం, వనరులు, అవకాశాలు. ఈ విషయాలు మనకప్పగింపబడిన బాధ్యతలవి. సాధ్యమైనంతగా వీటిని జ్ఞానయుక్తంగా నెరవేర్చాలని దేవుని అభిప్రాయం. భావికాలపు దేవుని రాజ్యంలో ప్రతి విశ్వాసి ఏమి పొందగలుగుతాడో అది ఇప్పుడిక్కడ ఏమి కలిగి ఉన్నాడో దాని మీద ఆధారపడి ఉంటుంది. దేవుని విధానాలకు, ఆయన రాజ్యానికి మన అంకితభావం, సమర్పణ, విధేయతలను బట్టి పరలోకములో మన స్థానం, స్వాస్థ్యం ఉంటాయి. దేవుడిచ్చిన సామర్థ్యాలను దుర్వినియోగం చేయడమంటే వీటిని భూమిలో దాచి పెట్టి యజమానునికి పనికి రాకుండా చేయడయే.

తమ్ముడూ! ప్రభువు సేవలో ఎవరైతే నమ్మకంగా ఉంటారో, వారిని ఆయన పిలిచి బాధ్యతలు

అప్పగించి రెట్టింపు చేయమంటాడు. ఎవరైతే ఆయన భారాన్ని హృదయ పూర్వకంగా పంచుకుంటారో వారికి రానున్న రాజ్యంలో గొప్ప బహుమతులుంటాయి. కొత్త భూమి, కొత్త ఆకాశం వచ్చిన తర్వాత మరిన్ని గొప్ప పనులు వారికి అప్పగింపబడుతాయి.

ఈ విషయాలన్ని విజయ్ అన్న దగ్గర విని విని విసుగొచ్చింది. దేవునికి దూరమవుతున్నానన్న విషయం తప్పమిగతా అన్ని విషయాలలో డెవలప్ అయ్యాను. చాలా తక్కువ టైంలోనే ఎక్కువగా రాణించాను. కొత్తగా ఒక 'ఆల్బమ్' రిలీజ్ చేయబోతుంటే మధ్యలో ఈ విజయన్న బాదుడు ఏంట్రా బాబు అనుకుంటూ ఒకే అన్న మళ్ళీ మాట్లాడతానంటూ ఫోన్ కట్ చేశాడు అరుణ్.

❁❁❁❁❁❁❁❁❁❁

తన ఆల్బమ్ ఎంతో ఆడంబరంగా రిలీజ్ చేశాడు. అవి క్రైస్తవ గీతాలే అయినప్పటికీ, సినిమా పాటలకు ఏమాత్రం తీసిపోవు. ఆ ఆల్బమ్‌లో అరుణ్ అద్భుతంగా నటించాడు. ఆ ఆల్బమ్ రిలీజ్ంగ్ ప్రోగ్రామ్‌కు ప్రఖ్యాత సినిమా మ్యూజిక్ డైరక్టరు హాజరవ్వడం విశేషం. అదే ఫీల్డ్‌లో మంచిగా రాణిస్తున్న అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళి విషయంలో తల్లిదండ్రుల అంగీకారాన్ని కూడా తీసుకోలేకపోయాడు. ఎంతో పేరు... ఎంతో హోదా... కోరుకున్న అమ్మాయితో వివాహం. ఇవన్నీ దేవుని దీవెనలు కావా? అని సరిపెట్టుకున్నాడు. తప్పు చేస్తున్నాననే భావన అప్పుడప్పుడూ కలిగేది. ఇప్పుడైతే ఆ భావన నుండి కూడా తప్పించుకున్నాడు. దేవునిపై నమ్మకం కాకుండా తనపై తనకు నమ్మకం ఏర్పడింది. నేను ఏదైనా సాధించగలననే తత్వం ఏర్పడింది. ఈ తత్వం గర్వానికి దారి తీసింది. క్రమక్రమంగా దేవునికి, సహవాసానికి దూరమయ్యి, మళ్ళీ కనిపించనంత దూరమయ్యాడు. విజయ్ అన్న కాల్ చేస్తే, "మీరు కాల్ చేస్తున్న సబ్‌స్క్రైబర్ కవరేజ్ ఏరియాలో లేరు" లేదా స్పందించుట లేదు అన్న కాలర్ ట్యూన్స్ తప్ప ఇంకో మాట విన్పించడం లేదు.

తమ్ముడూ! నీ విషయంలో నాకే ఇంత బాధగా ఉంటే దేవుడు ఎంతగా బాధపడుతాడో కదా అని మనసులో అనుకుంటూ కాల్ కట్ చేయడం విజయ్‌కి అలవాటయ్యింది.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

✦✦✦✦✦✦✦✦✦

## శుభాకాంక్షలు




'దశాబ్ది ఉత్సవాలు' వేడుకల్లో ఆసిఫాబాద్ గ్రాడ్యుయేట్ బ్రదర్ ప్రవీణ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. వీరు ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జిగా ఉన్నారు.

## MISSION TRIP EXPERIENCE

Dear brothers and sisters, we are thankful to God for his plans and protection.God helped us visit Bihar as a SVP team from Telangana. 4 girls, 1 boy, and 1 staff family participated in this mission trip. We were in Bihar for 15 days and visited 9 Places. We learned many things through this mission trip. We could observe the need for missionaries and missionary students in Bihar. God helped us learn a few things from EGF families and missionaries. We enjoyed different foods and cultures.

Through this mission trip, two girls committed to full-time ministry and one girl committed to be a tentmaker, and the remaining members are interested in praying for Bihar regularly.

Kindly pray for the commitments and future plans of the members who participated. We especially thank the Bihar EGF for their love and hospitality, and we also thank the Telangana UESI Mission Department for their encouragement and prayers.

- SVP Team, UESI-TS



# నెరవేరిన ఆశ

**నా** పేరు విజయ సరస్వతి (గ్రేస్). నేను హైందవ కుటుంబంలో జన్మించాను. మాది వ్యవసాయ కుటుంబం. నేను మా తల్లిదండ్రులకు వివాహమైన 20 సం॥రాలకు పుట్టాను. మా తల్లిదండ్రులు సంతానం కోసం చాలా సంవత్సరాలు వేచి చుశారు. చాలా పూజలు చేశారు. తెలిసిన ఒక క్రైస్తవ విశ్వాసి మా అమ్మకు యేసు ప్రభువుని నమ్ముకుంటే నీకు సంతానం కలుగుతుందని చెప్పాడు. ఆ తర్వాత మా అమ్మ యేసు ప్రభువుని విశ్వసించింది. అమ్మ విశ్వసించిన దాదాపు ఒక సంవత్సారానికి నేను పుట్టాను. కాని నేను చిన్నప్పటి నుండి హైందవ విశ్వాసాలలోనే పెరిగాను. మా నాన్న పూజలు చేయడం వలన మా అమ్మ మాకు యేసు క్రీస్తు గురించి చెప్పడానికి సాహసించేది కాదు. ఆమె చాటుగా చర్చికి వెళ్ళుతూ ఉండేది. నా తర్వాత తమ్ముడు, చెల్లి జన్మించారు.

### విశ్వాసానికి పునాది

నేను 1997లో యస్‌యస్‌సి పూర్తి చేసి భీమిలిలో పాలిటెక్నిక్‌లో చేరాను. మా హాస్టల్‌లో బైబిల్ స్టడీస్, ప్రేయర్స్ జరిగేవి. 2000వ సం॥లో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నప్పుడు ఒకరోజు హాస్టల్‌లో మేడ మీద జరిగే ప్రేయర్‌కి రమ్మని నా స్నేహితురాలు ఆహ్వానించింది. తను చెప్పింది కదా అని నేను ప్రేయర్‌కి వెళ్ళాను. ఆ ప్రేయర్ జరుగుతున్నప్పుడు, నేను నా ఆరోగ్య సమస్యకు స్వస్థత కావాలని ప్రార్థించాను. అద్భుతంగా ఆ తర్వాత రోజు నుండి నా ఆరోగ్యం కుదుటపడింది. అలా నేను యేసు ప్రభువును విశ్వసించాను. అప్పటినుండి బైబిల్ చదువుతూ, ఫ్రెండ్స్‌తో, సీనియర్స్‌తో దేవుని గురించిన విషయాలు మాట్లాడడం, ప్రేమధార కార్యక్రమాల ద్వారా దేవుని గురించి తెలిసికోవడం ద్వారా విశ్వాసంలో బలపడ్డాను. అప్పట్లో బయటవారికి హాస్టల్‌లోకి అనుమతి లేకపోవడంతో గ్రాడ్యుయేట్స్‌ను అనుమతించలేదు. నేను ఫస్ట్ ఇయర్‌లో ఉన్నప్పుడు గ్రాడ్యుయేట్స్ మా క్యాంపస్ కోసం ప్రార్థించేవాళ్ళు. నేను ఫైనల్ ఇయర్‌లో ఉన్నప్పుడు యేసు ప్రభువును నమ్మాను. ఆమోసు 9:14-15, "... వారి దేశమందు నేను వారిని నాటుదును, నేను వారికిచ్చిన దేశములోనుండి వారు ఇక పెరికివేయ బడరు..." అనే వచనాల ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు.

### దేవుని కృప

అప్పట్లో ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్‌లో జాయిన్ అవ్వడానికి చాలా తక్కువ సీట్లు ఉండేవి. కాని దేవుని మహా కృపను బట్టి నేను ఇంజనీరింగ్ చేయగలిగాను. నేను డిప్లొమా చదువుతున్నప్పుడు యంటెక్ (సీఎస్ఈ) చెయ్యాలని ఆశ ఉండేది. అప్పుడు నేను ప్రార్థించి, ఆ తర్వాత దానిగురించి ఆలోచించలేదు.

### కృప తక్కువ కాలేదు

నేను బి.టెక్ మూడవ సం॥ చదువుతున్నప్పుడు నాకు వివాహ సంబంధాలు వస్తున్నాయని నాన్న చెప్పారు. నేను ప్రార్థన చేసుకుంటానని నాన్నకు తెలుసు కాని దేవుని బలంగా విశ్వసిస్తానని తెలియదు. అయితే, నేను క్రైస్తవునినే వివాహం చేసుకుంటానని చెప్పినప్పుడు ఆయన మౌనంగా ఉన్నారు. ఆ తర్వాత దేవుని ఏర్పాటుని బట్టి బి.టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నప్పుడు, 2003లో బ్రదర్ బి.యన్ శ్రీనివాస్ (రత్న రాజు)తో దేవునికి మహిమకరంగా మా వివాహం జరిగింది. వివాహమైన తొలినాళ్ళలో మాకు ఏమి లేకపోయినా దేవుడు ఏమి తక్కువ చేయలేదు. తగిన సమయంలో అన్ని సమకూరుస్తూ తన కృపను మాతో ఉంచుతున్నాడు.

### ఉద్యోగం

నా స్నేహితులు బెంగళూరు వెళ్ళి వివిధ కోర్సులు

నేర్చుకొని ఫేక్ ఎక్స్పీరియన్స్‌తో సాఫ్ట్‌వేర్ జాబ్స్ తెచ్చుకున్నారు. ఫేక్ ఎక్స్పీరియన్స్‌తో సాఫ్ట్‌వేర్ జాబ్ తెచ్చుకోవడం ఇష్టం లేక ఆరు నెలలు ప్రయత్నం చేసిన పిమ్మట 2005లో ఒక ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీగా చేరాను. 2007లో మరొక ఇంజనీరింగ్ కళాశాలకు మారి జాబ్ చేస్తూనే జేఎన్‌టీయూ(హెచ్) లో యంటెక్ (సీఎస్ఈ) పూర్తి చేయడానికి దేవుడు సహాయం చేశాడు.

**ఆయన సాధనాలుగా**

2004 నుండి కూకట్‌పల్లి ఇఇయఫ్‌తో కలిసి పరచర్య చేయడానికి దేవుడు కృప చూపించాడు. జేఎన్‌టీయూకు దగ్గరలోనే ఒక చిన్న ఇంటిలో ఉండేవాళ్ళం. మా ఇంటిలో గార్ల్స్‌కు బైబిల్ స్టడీస్, ఇఇయఫ్ జరిగేవి. అప్పటినుండి ఇప్పటివరకు దేవుడు వివిధ రకాలుగా మా కుటుంబాన్ని వాడుకుంటున్న దానిని బట్టి దేవునికి ఎంతో కృతజ్ఞులం. అనిశ్చితి నెలకొన్న నా జీవితానికి దేవుని బట్టి విలువ, గౌరవం అలాగే మా జీవితాలలో జరిగిన విషయాలను, దేవుడు బలపరచిన తీరును విద్యార్థులతో పంచుకునే కృపను దేవుడిచ్చాడు.

మాకు ఒక బాబు. పేరు ఆశ్రిత్. ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. తన చదువు, మా తండ్రి గారి రక్షణ, రక్షింపబడి క్రైస్తవ వివాహాలు చేసుకొన్న మా తమ్ముడు, చెల్లి కుటుంబాల కొరకు ప్రార్థించండి.

**నెరవేరిన ఆశ**




డిప్లొమా చేసేటప్పుడు యం.టెక్ చేయాలనే ఆశ నాలో ఉండేది. దేవునికి ప్రార్థించినప్పుడు, ఎఫెసి 3:20 ప్రకారం, "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుని..." వలన యం.టెక్ మాత్రమే కాకుండా పిహెచ్‌డి చేయడానికి కూడా దేవుడు సహయం చేశాడు. ప్రస్తుతం అదే ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నాను.

కుటుంబంగా మేము ఉద్యోగానికి, పరిచర్యకు తగిన సమయం ఇస్తూ దేవుడు ఆశించిన విధంగా ముందుకు సాగడానికి ప్రార్థించండి.

**– డా.విజయ సరస్వతి,**
ప్రగతినగర్, కూకట్‌పల్లి

++++++++

UESI TELANGANA

## WANTED OFFICE STAFF, STAFF COORDINATORS AND STAFF FOR STUDY CENTRE

**Requirements for Office Staff**

1. Born-again experience
2. EU background and having a definite call for students' ministry.
3. UG/PG: Degree in any Specialization
4. Good knowledge of the Microsoft Office suite (Word, PowerPoint and Excel)
5. Good communication skills with written and spoken English
6. Knowledge on bookmaking and Photoshop is desirable

**Requirements for Staff Coordinators**

1. Born-again experience with sound doctrinal convictions
2. EU background and having a definite call for students' ministry
3. UG/PG: Degree in any Specialization

**Requirement for Staff for Study Centre**


1. Born-again experience
2. Willing to stay in the Study Centre and look after the Study Centre

**Please Note**

1. The Salary will be paid according to the approved pay structure
2. Suitable persons can send the requisition letter to rajesh4christos@gmail.com before August 10, 2023

**- Executive Committee, UESI-TS**

# సంఘముతో సంబంధం ఉందా?



**రా**ణీ... పడుకున్నది చాలు ఈరోజు ఆదివారం సంఘానికి వెళ్దాంలే ఎంతసేపు పడుకుంటావు అన్నది భారతి. నేను ఈరోజు చర్చికి రావడం లేదు. ఆ సేవకుడు ఏం చెప్తాడో ఆయనకే తెలియదు. ఈరోజు సాయంత్రం ఇయు మీటింగ్‌కు వెళ్లి అక్కడ ఆరాధన చేస్తాను, భారతితో అన్నది రాణి.

ఈరోజు మనకు కమిటీ మీటింగ్ ఉంది కాబట్టి ఈరోజు చర్చికి వద్దులే అన్నాడు రాజు ప్రవీణ్‌తో. ఈరోజుకు సంఘమునకు వెళ్లకుండా ఇంట్లోనే ఆరాధన చేద్దామనుకున్నాడు మోహన్.

సురేష్ పెళ్లిచూపులు ఆదివారం సాయంత్రం కాబట్టి ఉదయమే ప్రయాణమై ఆ ప్రాంతానికి వెళ్దాం అన్నాడు రాజు తన భార్యతో.

చర్చి అంటే చాలా బోర్ కొడుతుందని ఆలోచించే వారు ఉన్నారు, మనం వెళ్లే చర్చిలో చాలా గొడవలు అని మాట్లాడుకునే వారున్నారు. ఇలా చెప్పుకుంటే పోతే చాలా విరోధంగా మనం సంఘము గురించి మాట్లాడుకోవచ్చు.

### తరతరాలుగా

తరతరాలుగా సంఘముతో సంబంధాలు చాలా తక్కువగా ఉన్నట్లు మనకు కనిపిస్తుంది. కారణం విశ్వాసులు ఎన్నో భిన్నాభిప్రాయాలు, భిన్న ఆలోచనలు కలిగియున్నారు. కానీ దేవుడు సంఘము పట్ల చాలా ఉద్దేశ్యాలు కలిగి యున్నాడు.

"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తుమందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపొ 20:28).

దేవుడు మనిషిని తన పోలికలో చేసి, రక్షించుకుని, తన సంఘంలో చేర్చాడు. సంఘము ద్వారా ఆ వ్యక్తిని వాక్యపు వెలుగులో సరిచేసి, తద్వారా కుటుంబానికి, సంఘానికి, సమాజానికి ఒక మంచి మాదిరిగా ఉంచాలని దేవుని కోరిక. అందుకు దేవుడు ఏర్పరచుకున్న గొప్ప వ్యవస్థ 'సంఘము'. ఈ సంఘము కోసము యేసుక్రీస్తు ప్రభువు ధారాళంగా తన రక్తాన్ని కార్చి, ఎన్నో శ్రమలు పడ్డాడు.

"సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతు డాయెను" (కొలస్స 1:18).

ఆ సంఘంలో ఎలాంటి నియమ నిబంధనలు కలిగియుండాలో ఆ విషయాలన్నీ కూడా దేవుడు బైబిల్‌లో రాయించాడు. ఒక విశ్వాసి లేదా

విశ్వాస కుటుంబం ఒక సంఘానికి క్రమంగా వెళ్లడం, సంఘములో అవయవములుగా ఉండడం, సంఘ క్రమాన్ని పాటించడం, సంఘ పరిచర్యలో పాల్గొనడం దేవుడు ఉద్దేశించినవి. అలాంటి సంఘము ఈ రోజున సమాజంలో చాలా నిర్లక్ష్యం చేయబడుతుంది. అన్నీ తెలిసిన విశ్వాసులే సంఘాన్ని నిర్లక్ష్యం చేయడము చాలా బాధాకరమైన విషయం. కారణం సంఘము విలువ తెలియక, సంఘ ప్రాముఖ్యత తెలుసు కోక ఉన్న విశ్వాసులు ఎందరో. సంఘములో దేవుడు నివాసము చేస్తాడని, ఇద్దరు ముగ్గురు నా నామమున కూడుకున్నప్పుడు నేను అక్కడ ఉంటానని తెలియజేసిన దేవుని మరచి సంఘాన్ని ప్రేమించకుండా ఉంటున్న విశ్వాసులు మరి కొందరు.

### సంఘాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణాలు

1. చర్చి బోరింగ్‌గా ఉందని అనిపించడము
2. నాయకత్వం వహించడానికి స్థలం లేకపోవడము
3. చర్చి నాయకత్వాన్ని నమ్మకపోవడము
4. నేను చర్చి సభ్యులచే బాధించబడ్డాను
5. ఆదివారం పని చేయవలసి రావడం
6. పోడ్‌క్యాస్ట్, యూట్యూబ్ నుండి మెరుగైన బోధనను పొందడము

### సంఘాన్ని నిర్లక్ష్యం చేస్తే కలిగే ప్రమాదాలు

1. దేవుని చిత్తానికి విరుద్ధం
2. వ్యక్తిగత విశ్వాసానికి హానికరం. వినుట వలన విశ్వాసం కలుగును (రోమా 10:17)
3. ఆత్మీయ సహవాసాన్ని కోల్పోతాం
4. ఆత్మీయ జీవితంలో కుంటుపడి పాపంలో పడిపోతాం.

నేటి తరపు విశ్వాసులలో చాలా మంది సంఘానికి వచ్చే విషయంలో మానుకొంటున్నారు.

### ఆది సంఘ విశ్వాసుల లక్షణాలు

1. క్రమం తప్పక కూడుకునేవారు
2. సహవాసంలో ఎడతెగక ఉన్నారు
3. మంచి బోధ క్రింద ఉన్నారు
4. సేవకుల సంరక్షణలో ఉన్నారు
5. దేవుని పట్ల దృక్పథం ఏకముగా ఉంది.
6. దేవుని స్తుతించేవారు.
7. ఆనందముతో, నిష్కపటమైన హృదయముతో జీవించారు.

మొదటి తరం సంఘము, విశ్వాసులు సత్యాన్ని కనుగొనడానికి మరియు స్థాపించడానికి పోరాడింది. రెండవ తరం సంఘం, విశ్వాసులు సత్యాన్ని కాపాడుకోవడానికి దానిని ప్రకటించడానికి పోరాడింది. కానీ మూడవ తరం సంఘము విషయంలో తక్కువ శ్రద్ధ కనపరచింది.

### సంఘానికి హాజరయ్యే విషయంలో పున:పరిశీలన చేసుకోవలసిన ప్రశ్నలు

1. సంఘానికి క్రమంగా హాజరవుతున్నావా?
2. చిన్న చిన్న అనారోగ్యాలు కలిగినప్పుడు హాజరవుతున్నావా?
3. ఆదివారము స్థానిక సంఘానికి హాజరవ్వ కుండా పరిచర్యకు సంబంధించిన విషయాలు కలిగి ఉన్నావా?
4. ఇప్పటికైనా ఒక స్థానిక సంఘానికి సభ్యుడుగా ఉన్నావా?
5. ఇప్పటివరకు ఎన్ని సంఘాలను మార్చావు?
6. స్థిరంగా ఒక సంఘానికి సభ్యుడుగా ఉండకపోవడానికి కారణాలు ఏంటి?

దేవునికి మన హృదయాలు తెలుసు. మనలను క్రీస్తులో నిర్మించాలనేది దేవుని కోరిక, మరియు ఈ యుగంలో ఆయన ఉద్దేశ్యాలు సంఘము ద్వారా జరిగించుకోవాలని ఇష్టపడుతున్నాడు.

### ముగింపు

సంఘం పట్ల ఎన్ని విభిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, వాక్యమేమైతే సెలవిచ్చిందో వాటిని పాటించబద్ధులమై ఉన్నాం. దేవుని ఆలోచనలో నుండి వచ్చిన సంఘ ప్రాధాన్యతను క్రమం తప్పకుండా పాటించి, సంఘానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తే ఇయు, ఇజియఫ్ మెంబర్స్‌గా సంఘములో కూడా దేవుని మహిమపరచబడడానికి వాడబడతాం. సంఘాన్ని నిర్లక్ష్యం చేసి దేవుని ఎదుట దోషిగా నిలబడకుండా సరిచేసుకుందాం.

– డి ఆర్ కె మహేష్, హైదరాబాద్

# ప్రార్థనాంశాలు

## జూలై 2023

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్: సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### హైదరాబాద్ రీజియన్

రీజనల్ కో-ఆర్డినేటర్స్
హైదరాబాద్: సహో. కృష్ణమాచార్యులు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్
హైదరాబాద్ 1: సహో. రవి ప్రసాద్
హైదరాబాద్ 2 (మేడ్చల్ మల్కాజ్‌గిరి): సహో. నాగరాజ్
స్టాఫ్
దిల్‌సుఖ్‌నగర్: సహో.కె.రవి కుమార్ & సహోదరి. అరుణ కుమారి
కోంపల్లి: సహో. కె. రాజ్ కుమార్
స్టాఫ్ కో-ఆర్డినేటర్స్
సైనిక్‌పురి: సహో. బాలాజీ & సహోదరి. శ్రీలత

**బోయన్‌పల్లి:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

లోకల్, బిసి హాస్టల్ స్టూడెంట్ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**నాచారం:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్, అందరి ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

కమిటీ మెంబర్స్ చక్కగా పనిచేయునట్లు, విద్యార్థినీల పరిచర్య, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** చక్కగా జరిగిన సియంబపి, ఇనాగురల్, కంబైన్డ్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

బ్రదర్ జానకిరామ్ తల్లిదండ్రుల ఆరోగ్యం, సోదరుని ఉద్యోగం, కుటుంబికుల రక్షణ, బ్రదర్ కోటేశ్వరరావు పిల్లల చదువులు, కుమారుని రక్షణ, ఉద్యోగానికి, పరిచర్యకు తగిన సమయం ఇచ్చునట్లు, ఇరు కుటుంబికుల రక్షణ, పరిచర్యలో దేవుని నడిపింపు, ఇబియస్, బిబియస్, యంపిసిలు ప్రారంభించబడి రెగ్యులర్‌గా జరుగునట్లు, ఫాస్టింగ్ ప్రేయర్స్, గార్ల్స్ హాస్టల్, నూతన కమిటీ చురుకుగా పనిచేయునట్లు, ఆగష్టు 14, 16న జరిగే గాస్పల్ ఈవినింగ్ కొరకు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** క్రొత్త కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

క్రియాశీల పరిచర్య, విద్యార్థుల చొరవ, నూతన కమిటీ ఏర్పాటు, డిగ్రీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షల కొరకు ప్రార్థించండి.

**కోంపల్లి:** స్టాఫ్ బ్రదర్ రాజ్‌కుమార్ మహబూబ్‌నగర్ నుండి కోంపల్లికి వచ్చినందకు స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, ప్రేయర్ వాక్స్ ప్రారంభం, మైసమ్మగూడ, మేడ్చల్, ఆల్వాల్‌లో బైబిల్ స్టడీస్ పున:ప్రారంభం, గార్ల్స్ పరిచర్య, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్‌ల ఆత్మీయ జీవితం, ఇయు, ఇజియఫ్ కమిటీలకు దేవుని నడిపింపు, మైసమ్మగూడలో ఇయు రూం ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్:** ఈ విద్యా సం॥ పరిచర్యలో దేవుని కృప, అందరికి కాపుదలను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ, విద్యార్థుల కాంటాక్ట్స్ లభ్యత, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, పరిచర్యలో దేవుని సహాయం కొరకు ప్రార్థించండి.

### రంగారెడ్డి రీజియన్

రీజనల్ కో-ఆర్డినేటర్
రంగారెడ్డి: సహో. రమేష్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్
సైబరాబాద్: సహో. జోషి
డిస్ట్రిక్ట్ ఇంచార్జ్
వికారాబాద్: సహో. కరుణాకర్
స్టాఫ్
సైబరాబాద్: సహో. సిహెచ్. ప్రభాకర్ రావు, ప్రగతినగర్
స్టాఫ్ కో-ఆర్డినేటర్
వికారాబాద్: సహో. రాజమణి

**మహేశ్వరం:** విద్యార్థి విద్యార్థినీలకు రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

బ్రదర్ ఆకాశ్ పిహెచ్‌డి పూర్తవుటకు ఆర్థిక సహాయం, పరిచర్య మరింతగా జరగడానికి ఎక్కువ గ్రాడ్యుయేట్స్ దేవుడు దయచేయునట్లు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** గత విద్యా సం॥లో దేవుని కాపుదల, చక్కగా జరిగిన వాలెడిక్టరీ ప్రోగ్రామ్, నూతనంగా ఏర్పడిన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

నూతన కమిటీ చక్కగా పనిచేయునట్లు, జరగనున్న ఇనాగురల్ ప్రోగ్రామ్, బ్రదర్ సురేష్, సిస్టర్ రమాదేవిలకు ఉద్యోగం లభించునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** మంత్లీ ఫాస్టింట్ ప్రేయర్స్ చక్కగా జరుగుతున్నందుకు స్తుతించండి.

అర్థవంతమైన యంపిసిలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు, వివాహాల కొరకు ప్రార్థించండి.

**జేఏన్‌టీయూహెచ్ జోన్:** చక్కగా జరుగుతున్న ఇబియస్, బిబియస్, నూతనంగా ఏర్పడిన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

ఇనాగురల్, వాలెడిక్టరీ ప్రోగ్రామ్స్, సిస్టర్ మౌలిత వినయ్ సుఖ ప్రసవం, బ్రదర్ ప్రభాకర్,సిస్టర్ సోఫియా, మరియు బ్రదర్ రమేష్, సిస్టర్ ఉషాలకు దేవుడు సంతానమనుగ్రహించునట్లు ప్రార్థించండి.

**వికారాబాద్:** అందరి ఆరోగ్యాలను బట్టి స్తుతించండి.

నూతన ఫ్యామిలీస్ చేర్చబడునట్లు, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న బ్రదర్స్ అరుణ్, నాగరాజు, రాజు, రవి, ఆనంద్, సతీష్, బ్రదర్ కరుణాకర్ ఫ్యామిలీ ఆత్మీయ జీవితం, ఆరోగ్యం, సిస్టర్ స్వర్ణ ఆపరేషన్, పిల్లల స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**రాజేంద్రనగర్:** జరిగిన యల్‌టి క్యాంపుకు హాజరైన విద్యార్థులు, నూతన ఇజియఫ్ కమిటీ, బ్రదర్ సత్యనారాయణ హైదరాబాద్ బదిలీ అయిన దానిని బట్టి స్తుతించండి.

యల్‌టికి హాజరైన విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఇయు కమిటీ ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

## ఆదిలాబాద్ రీజియన్

**రీజినల్ కో–ఆర్డినేటర్**

ఆదిలాబాద్: సహో.జాన్ వెస్లీ (రమేష్)

**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్**

మంచిర్యాల: సహో. జాన్

నిర్మల్: సహో. సతీష్

**డిస్ట్రిక్ట్ ఇంచార్జ్**

ఆదిలాబాద్: సహో. ప్రశాంత్

ఆసిఫాబాద్: సహో. ప్రవీణ్ బాబు

**స్టాఫ్**

నిర్మల్: సహో. సి. రఘుపతి & సహోదరి. సుచిత

మంచిర్యాల: సహో. బి. రామకృష్ణ & సహోదరి. సువర్ణ

**ఆసిఫాబాద్:** యల్‌టికి హాజరైన 3గురు విద్యార్థులు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బెస్ట్ టీచర్ అవార్డ్ లభించిన బ్రదర్ ప్రవీణ్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువులు, ఆదిలాబాద్, బెండరాలో బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**లక్సెట్టిపేట:** గత విద్యా సం॥లో దేవుని నడిపింపు, యల్‌టికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, విద్యార్థుల కెరీర్, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మందమర్రి:** బ్రదర్ ప్రవీణ్ ఎంగేజ్మెంట్, నూతన గ్రాడ్యుయేట్ కాంటాక్స్ బట్టి స్తుతించండి.

కళాశాలలో, లోకల్ చర్చిలలో విద్యార్థుల కాంటాక్స్ లభించునట్లు, జులై 13న జరగనున్న బ్రదర్ ప్రవీణ్ వివాహం కొరకు ప్రార్థించండి.

**ఉట్నూర్:** గత విద్యా సం॥లో దేవుని నడిపింపు, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న బ్రదర్ ప్రవీణ్, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువుల కొరకు ప్రార్థించండి.

## కరీంనగర్ రీజియన్

**రీజినల్ కో–ఆర్డినేటర్స్**

కరీంనగర్: సహో. జాన్ రాజేష్

**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్**

కరీంనగర్: సహో. కె. రమేష్

జగిత్యాల: సహో. సదానందం

పెద్దపల్లి: సహో. శివ కుమార్

**డిస్ట్రిక్ట్ ఇంచార్జ్**

సిరిసిల్ల: సహో. రాజేందర్

**స్టాఫ్**

కరీంనగర్: సహో. ఎన్. మోహన్ & సహోదరి. స్నేహ లత

**స్టాఫ్ కో–ఆర్డినేటర్**

జగిత్యాల: సహోదరి. జ్యోతి

**మెట్‌పల్లి:** అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక ప్రకారం పరిచర్య జరుగునట్లు, విద్యార్థుల బైబిల్ స్టడీస్ ప్రారంభం గ్రాడ్యుయేట్స్ పరిచర్య, ఉద్యోగం, కుటుంబమునకు తగిన సమయం ఇచ్చునట్లు, సిస్టర్ మాధురి చదువు, తల్లి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**ముస్తాబాద్:** బ్రదర్ వినోద్, సిస్టర్ లలితాలకు దేవుడనుగ్రహించిన పాపను బట్టి స్తుతించండి.

తాండూర్‌లో బైబిల్ స్టడీస్ పున:ప్రారంభం, సిరిసిల్ల, వేములవాడ, ముస్తాబాద్‌లో స్టూడెంట్ కాంటాక్ట్స్, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న బ్రదర్

వినోద్, సెల్యులైటిస్ సమస్యతో బాధపడుతున్న బ్రదర్ రాజేందర్ తండ్రి ఆరోగ్యం, సిరిసిల్ల జిల్లాకు దేవుడు విజన్ కలిగిన విద్యార్థులను, గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** అందరికి దేవుని కాపుదల, గత విద్యా సం॥లో దేవుని నమ్మకత్వాన్ని బట్టి స్తుతించండి.

స్టాఫ్ కుటుంబం, ఆరోగ్యం, ప్రయాణాలు, కమిటీ మెంబర్స్ చక్కగా పనిచేయునట్లు, ఈ విద్యా సం॥ పరిచర్య, విద్యార్థుల చొరవ, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

## వరంగల్ రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
వరంగల్: సహో. రాము
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
హన్మకొండ: సహో. జి. బ్రహ్మరాజ్
భూపాలపల్లి: సహో. పి. రాజ్‌కుమార్
**డిస్ట్రిక్ట్ ఇంచార్జ్**
ములుగు: సహో. శంకర్
జనగాం: సహో. వి. రామకృష్ణ
వరంగల్: సహో. యం. అనిల్
మహబూబాబాద్: సహో. ఉమేష్
**స్టాఫ్**
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి

**వరంగల్:** స్థానిక పరిచర్య, అన్ని కళాశాలను గెలుచునట్లు, బ్రదర్ అరుణ్ కుమార్‌కు చెందిన రిడీమ్ ఇండస్ట్రీ మార్కెటింగ్, ఆర్థిక అవసరాలు, క్వాలిటీ ప్రొడక్షన్ కొరకు ప్రార్థించండి.

## ఖమ్మం రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
ఖమ్మం: సహో. రాము
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
ఖమ్మం: సహో. యం. సత్యనారాయణ
కొత్తగూడెం: సహో. కె. రవి కుమార్
**స్టాఫ్**
ఖమ్మం: సహో. నాగేశ్వరరావు & సహోదరి. దీప్తి

**నేలకొండపల్లి:** నేలకొండపల్లిలో పరిచర్య కొరకు ప్రార్థించండి.

వైరా: వైరాలో నూతన గ్రాడ్యుయేట్స్ చేర్చబడునట్లు, గార్ల్ బైబిల్ స్టడీస్ తీసుకొనే వారి కొరకు, ఆన్‌లైన్ బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**కల్లూరు:** చక్కగా జరిగిన ఫాలో అప్స్‌ను బట్టి స్తుతించండి.

పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న బ్రదర్స్ లోకేష్, క్రాంతిల కొరకు, రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

**ఖమ్మం:** స్టాఫ్ బ్రదర్ నాగేశ్వరరావు కుటుంబం ప్రయాణాలు, ఆరోగ్యం, కాపుదల, నూతన ఓపెన్ హోమ్స్ కొరకు ప్రార్థించండి.

## నిజామాబాద్ రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
నిజామాబాద్: సహో. డి. గోపి
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
నిజామాబాద్: సహో. రాజరత్నం
కామారెడ్డి: సహో. లక్ష్మణ్
**స్టాఫ్**
ఆర్మూర్: సహో.సిహెచ్.నాగరాజు & సహోదరి. శాంతి

**నిజామాబాద్ జోన్-1:** గత సం॥లో దేవుని నడిపింపు, విద్యార్థులకు వచ్చిన మంచి పరీక్షా ఫలితాలు, ఐసిఇయూ, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు, 40 రోజుల ప్రార్థన సెల్ కలిగియుండుటలో దేవుని నడిపింపు, రెగ్యులర్‌గా జరుగుతున్న గార్ల్ ప్రేయర్ సెల్‌ను బట్టి స్తుతించండి.

ఇయు. ఇజియఫ్ కమిటీలు దేవుని నడిపింపు కలిగి పనిచేయునట్లు, వార్షిక ప్రణాళిక నేరవేర్పు, విద్యార్థుల చదువులు, పరీక్షలు, నూతన కాంటాక్స్ ల భృత, పాలిటెక్నిక్ క్యాంపస్, బాయ్స్ ఎస్టీ, బిసి-ఎ,బి, సాయితేజ హాస్టల్స్, వర్కింగ్ ఉమెన్స్, గార్ల్స్ పాలిటెక్నిక్ హాస్టల్, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్-2:** గత సం॥ పరిచర్యలో దేవుని కాపుదల, నడిపింపు, నూతన ఐసిఇయూ కమిటీ, వినాయక్ నగర్, రేణుక నగర్‌లో పరిచర్య స్థిరపరచబడినందుకు, ఎన్సై మెయిన్స్‌లో క్వాలిఫై అయిన సిస్టర్ ప్రియాంకను బట్టి స్తుతించండి.

నూతన ఐసిఇయూకు దేవుని నడిపింపు, ఏరియా వైజ్ మినిస్ట్రీ ప్లానింగ్, క్షేత్రస్థాయిలో పరిచర్య, సౌవార్తీకరణ చక్కగా చేయునట్లు, బైబిల్ స్టడీస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, ఔట్‌గాన్ విద్యార్థుల చదువులు, కెరీర్ కొరకు ప్రార్థించండి.

**బోధన్:** ఇజియఫ్ బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా, అర్థవంతంగా జరుగుతున్నందుకు, నర్సింగ్ కళాశాలలో బైబిల్ స్టడీస్‌కు దేవుడు ద్వారాలు తెరిచినందుకు, మార్నింగ్ ప్రేయర్ సెల్ రెగ్యులర్‌గా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇజియఫ్ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగుతున్నందుకు, గ్రాడ్యుయేట్స్ మధ్య మంచి అవగాహన, అర్థవంతమైన క్వయిట్ టైం కలిగియుండుటకు, షొక్కర్‌నగర్ హాస్టల్‌లో సౌవార్తీకరణ, అన్ని కళాశాలల్లో మైక్రో సెల్స్ ప్రారంభించుటకు ప్రార్థించండి.

**ఆర్మూర్:** గత సం॥లో దేవుని కాపుదల,

నడిపింపు, మార్నింగ్ ప్రేయర్ సెల్, జియండి కాన్ఫరెన్స్‌కు హాజరైన 7గురు విద్యార్థినీలు, రెండు యంయన్‌సిలకు సెలక్ట్ అయిన సిస్టర్ సుగంధను బట్టి స్తుతించండి.

నూతన కాంటాక్ట్స్ లభ్యత, విద్యార్థులు పరిచర్యను ఓన్ చేసికొని చురుకుగా పాల్గొనునట్లు, క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల ఫోకస్ పెట్టగలుగునట్లు ప్రార్థించండి.

**తెలంగాణ యూనివర్శిటీ:** విద్యార్థి విద్యార్థినీలకు ప్రారంభమైన బిబియస్, బాయ్స్ హాస్టల్‌లో ప్రారంభమైన ఫ్యామిలీ ప్రేయర్, ఈ విద్యా సం॥రానికి ఇంచార్జ్‌లుగా ఉన్న గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్‌ను బట్టి స్తుతించండి.

యూనివర్శిటీలో విద్యార్థి విద్యార్థినీల మధ్య జరిగే పరిచర్య, రెగ్యులర్‌గా, అర్థవంతంగా బిబియస్ జరుగునట్లు, విశ్వాస విధ్యార్థులు పిలిఫ్, శుభాష్, కరుణ, ప్రసాద్, పరిమళ, టీనాల ఆత్మీయ ఎదుగుదల, క్వయిట్ టైం, వ్యక్తిగత ప్రార్థన, ఔట్‌గాన్ స్టూడెంట్స్ ఆదర్శ్, సైమన్, ఇమ్మానుయేల్‌ల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

## మెదక్ రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
మెదక్: సహో. పి నరేందర్
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
సంగారెడ్డి: సహో. నాగేశ్వర్రావు
మెదక్: సహో. పున్నా రావు
**డిస్ట్రిక్ట్ ఇంచార్జ్**
సిద్ధిపేట: సహో. నాగిరెడ్డి
**స్టాఫ్**
సంగారెడ్డి: సహో. యస్. శ్రీనివాస్ & సహోదరి. ఉషా
**స్టాఫ్ కో-ఆర్డినేటర్**
సిద్ధిపేట: సహో. శివ కుమార్

**మెదక్:** అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

మెదక్‌లో విద్యార్థుల కాంటాక్ట్స్ లభించునట్లు, పయనీరింగ్ ప్లేసులు తూప్రాన్, రామాయంపేట్, చెంగుంట కొరకు ప్రార్థించండి.

**సిద్ధిపేట:** నూతన కమిటీ ఏర్పడినందుకు, బ్రదర్ మాన్య ఫ్యామిలీ సిద్ధిపేట వచ్చినందుకు స్తుతించండి.

సిస్టర్ లిడియాకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చునట్లు, సిస్టర్ ప్రసన్న ఆరోగ్యం, సిస్టర్ రేఖ సుఖ ప్రసవం, బ్రదర్ నాగరాజు ఆరోగ్యం, గాస్పల్ ఈవినింగ్, ఇ క్యాంపు కొరకు ప్రార్థించండి.

**నర్సాపూర్:** గత విద్యా సం॥ పరిచర్య, అందరి ఆత్మీయ ఎదుగుదలను బట్టి స్తుతించండి.

ఈ విద్యా సం॥ పరిచర్య, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్ లభ్యత, నూతన గ్రాడ్యుయేట్స్ పరిచర్యకు చేర్చబడునట్లు ప్రార్థించండి.

**గజ్వేల్:** మార్కుక్‌లో విద్యార్థి విద్యార్థినీల ఇబియస్ ప్రారంభం, గజ్వేల్‌లో నూతన ఇజియఫ్ కమిటీ ఏర్పడినందుకు స్తుతించండి.

గజ్వేల్‌లో విద్యార్థి విద్యార్థినీల ఇబియస్ ప్రారంభం, మార్కుక్‌లో ఇబియస్ క్రమంగా జరుగునట్లు, గాస్పల్ ఈవినింగ్స్, ఇ క్యాంపులకు స్టూడెంట్స్ సిద్ధపాటు, బ్రదర్ తుకారాం ఆరోగ్యం, వివాహం కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** యల్‌టి, సియంటిసికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

విద్యార్థులు దేవునిలో ఎదుగునట్లు, సీనియర్ స్టూడెంట్స్‌కు ఉద్యోగాలు, దేవుని చిత్తంలో వివాహాలు జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో చొరవ, యంపిసిలు అర్థవంతంగా, ఫల భరితంగా జరుగునట్లు, సిస్టర్ రోజా సుఖప్రసవం, థైరాయిడ్ సర్జరీ చేయించుకున్న బ్రదర్ సునీల్ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటును బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక ఏర్పాటు, హాస్టల్స్, కళాశాలల్లో బైబిల్ స్టడీస్ పున:ప్రారంభం, సిస్టర్స్ వినోదా, విక్టోరియా, శ్రీజాలకు జాబ్ రెగ్యులరైజ్ అవునట్లు, బ్రదర్ సునీల్ కుమార్ ఉద్యోగం, కుటుంబం కొరకు ప్రార్థించండి.

## నల్గొండ రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
నల్గొండ: సహో. బి.యాదగిరి
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
నల్గొండ: సహో. జి. సుందరం
సూర్యాపేట: సహో. సురేష్
భువనగిరి: సహో. రాజ్‌కుమార్ పాల్
**స్టాఫ్**
నల్గొండ: సహో. డి. సుధాకర్ & సహోదరి. కళ్యాణి

**కోదాడ:** నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

నూతన ఇబియస్ ప్రారంభం, ఇ-క్యాంపుకు విద్యార్థుల సిద్ధపాటు, గాస్పల్ ఈవినింగ్స్, రెండు కళాశాలలను రీచ్ అవునట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, విజన్ కలిగి పనిచేయునట్లు, చదువులు, అన్ని కళాశాలల్లో ప్రేయర్ వాక్స్ చేయునట్లు, ఈ విద్యా సం॥ వార్షిక ప్రణాళిక కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** అందరికి దేవుని కాపుదల, 40 గ్రామాలలో ప్రేయర్ వాక్స్ చేయగలిగినందుకు స్తుతించండి.

రెగ్యులర్‌గా ఇబియస్, బిబియస్, యంపిసిలు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, ఔట్‌రీచ్ విలేజ్‌లు, లోకల్ స్టూడెంట్ కాంటాక్స్, ఔట్‌గాన్ విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహాలు, బ్రదర్ సురేష్ ఆత్మీయ ఎదుగుదల, పోటీ పరీక్షల (ఏఈ, టిబిపిఒ)కు సిద్ధపాటు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఆర్థిక అవసరాలు, పిల్లల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, వార్షిక ప్రణాళిక నేరవేర్పు, సిస్టర్స్ మంజులా, విద్యల సుఖ ప్రసవం, సిస్టర్స్ కృప, నర్మదా, బ్రదర్ వెస్లీ తల్లి శివమ్మల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** అందరికి దేవుని కాపుదల, గత సం॥ జరిగిన పరిచర్య, ఈ విద్యా సం॥ కమిటీ, చేయబడిన వార్షిక ప్రణాళిక, రెగ్యులర్‌గా జరిగే ఉదయ, సాయంత్రం ప్రార్థనలను బట్టి స్తుతించండి.

ప్రేయర్ వీక్, సియంఒపి, కంబైన్డ్ గ్యాదరింగ్, మినిఇసి, ఇబియస్, బిబియస్, ఇజియఫ్, యంపిసిలు, ప్రేయర్ వాక్స్ అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల అవసరాల కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** అందరికి దేవుని కాపుదల, గత సం॥ దేవుడు జరిగించిన పరిచర్యను బట్టి స్తుతించండి.

విద్యార్థుల చదువులు, విజన్ కలిగి పరిచర్యలో కొనసాగునట్లు, అందరి ఫ్యామిలీస్, పిల్లల చదువులు, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** ఏర్పడిన నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

దేవుని నడిపింపుతో గ్రాడ్యుయేట్స్ పనిచేయులాగున, నూతన విద్యార్థులు చేర్చబడులాగున, నూతన ఇబియస్ సెల్స్ ప్రారంభించులాగున, కమిటీ ఓరియంటేషన్ కొరకు ప్రార్థించండి.

**సూర్యాపేట:** అందరికి దేవుని కాపుదల, గ్రేస్ టెంపుల్ చర్చిలో జరిగిన సమ్మర్ ఇ క్యాంపును బట్టి స్తుతించండి.

విద్యార్థుల బైబిల్ స్టడీస్, ఈ విద్యా సం॥ పరిచర్య, ఫోకస్డ్ కళాశాల కొరకు ప్రార్థించండి.

## మహబూబ్‌నగర్ రీజియన్

**రీజినల్ కో-ఆర్డినేటర్**
మహబూబ్‌నగర్: సహో. కె వెంకట స్వామి

**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్**
మహబూబ్‌నగర్: సహో. జి.డి.కిరణ్ కుమార్
గద్వాల్: సహో. కె రాజేష్ కుమార్
వనపర్తి: సహో. బాలాజీ

**డిస్ట్రిక్ట్ ఇంచార్జ**
నాగర్ కర్నూల్: సహో. రవివర్మ
నారాయణపేట: సహో. సేతు

**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్**
మహబూబ్‌నగర్: సహో. కె. కిరణ్ కుమార్

**పెబ్బేర్:** నూతనంగా ఏర్పడిన కమిటీని బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ అందరు పరిచర్య ఓన్ చేసుకొని ఐక్యతతో పనిచేయునట్లు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** ఇజియఫ్ కమిటీ, రెగ్యులర్ కాంట్రిబ్యూషన్, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, నూతనంగా ఏర్పడిన ఇయు, ఇజియఫ్ కమిటీలను బట్టి స్తుతించండి.

పాలమూరు యూనివర్శిటీలో ప్రేయర్ సెల్స్, బైబిల్ స్టడీస్ ప్రారంభం, బ్రదర్ పరశురాముడు వివాహం, నూతన విద్యార్థుల కాంటాక్ట్స్, సువార్త ఎక్కువగా ప్రకటింపబడునట్లు, విద్యార్థినీల పరిచర్య వృద్ధి చెందునట్లు ప్రార్థించండి.

**పెద్దమందాడి:** గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ ప్రేయర్ వాక్స్‌ను చేయునట్లు, రెండు జూనియర్ కళాశాలల కొరకు ప్రార్థించండి.

**గోపాల్‌పేట్:** జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లేడి గ్రాడ్యుయేట్ బట్టి స్తుతించండి.

ఇబియస్ ప్లానింగ్, గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ విజన్ కలిగి పని చేయునట్లు, జూనియర్ కళాశాలను రీచ్ అవునట్లు ప్రార్థించండి.

**వీపనగండ్ల:** విద్యార్థులను గెలుచునట్లు, రెండు జూనియర్ కళాశాలలను రీచ్ అవునట్లు ప్రార్థించండి.

## UNIP CELL PRAYER POINTS

### Praise God for

1. At the evangelistic Camp 'God's Lens', 55 students attended; 14 accepted Jesus Christ as their saviour, and 34 rededicated their lives.
2. Speakers: Br. Vijay, Br. Ashish, Br. Antony David, Br. Sunny, Br. Sundeep, Choir Team, seniors, volunteers, food supplies, and the good venue. The Teens enjoyed the camp a lot.
3. The Holy Spirit's leading and control.
4. The students attended from both states.
5. The first follow-up program was conducted on June 11, 2023.

### Pray God for

1. The follow-ups, planned every second Sunday of every month, will be conducted on July 16, 2023.
2. The four students who are yet to accept the Lord
3. The upcoming Mini DT Camp for Bowenpally students, Teens Bible Study, and two E-Camp

delegates. Dates: September 29th to October 2nd, 2023; speakers and venue to be fixed.
4. Staff Rajkumar's future, especially for his father's good health.
5. Fortnightly prayers to be regular
6. Formation of a core group consisting of Urban, Neighbors, and International Premier institutes.
7. To conduct a fellowship programme for young single graduates, which is the need of the hour.
9. The need for resource persons or in-charge persons for Bible studies in engineering colleges.
10. UNIP cell staff, Mr. Sandeep and Mr. Raj Kumar.

### Urban
**Prayer points**
1. Online Teens Weekly Bible Studies to be revamped as Bible Studies for Telangana Teens
2. Senior students and graduates may accept the students as they are.

### Premier Institutes
**Prayer points**
1. Pray for NIPER Bible Studies to be regular.
2. Bible studies may be conducted for students at the premier institutes.
3. Good ministry may be seen exclusively at IIT Hyderabad, BITS, EFLU, ICFAI, and other premier institutes.
4. Like-minded individuals can form groups and pray for institutions on a weekly basis in each division where we have premier institutes.
5. Pray for NMIMS (Narsee Monjee Institute of Management Studies) to get contacts and start Bible studies at Jadcharla, Mahabubnagar.

### International Students
**Prayer points**
1. Pray that we may start a fellowship group for the foreign students at Warangal.
2. A core group to be formed for international students.
3. Pray for like-minded individuals to form into groups and pray for international students on a monthly basis in every pocket—EFLU, Ibrahimpatnam, Sitafalmandi, and other premier institutes.

### Neighbours
**Prayer points**
1. God's protection and to see great work among neighbours this year
2. Regular monthly prayer meetings.
3. To arrange a state-level Physical meeting for those who are thinking about Neighbours.
4. To equip ourselves to encounter Neighbours.
5. To have a state level FNC committee.
6. To merge the Neighbours ministry with the regular EU ministry.
7. To plan for strategic ministry among Neighbours.
8. Active involvement of MBBs among Neighbours.
9. To collaborate with same heart people.
10. To have prayer walks in Neighbours populated colleges and areas.

## ADOPTED STATES

### Bihar
**Praise God for**
- 6 Students and 2 graduates attended CMTC.
- Bro Markus, Sis Sanju, and Sis Sunita attended NMTC 2023.

**Pray for**
- Suitable place to buy for the Bihar EGF
- Regular financial support from all ICEU and EGF to Bihar EGF.
- Suitable life partners for unmarried graduates and job openings for unemployed graduates
- There is a need for tent makers in Focus cities and a need for coordinators in all three regions.
- Students' academic and competitive exam preparation.
- Graduates, their families, jobs, children, and their future
- To the effective function of all micro-prayer cells (MPC).
- The national and state governments authority and leadership.


### Jharkhand
1. Praise God, Jharkhand State Council 23 was done on June 20.
2. Dumka EU Prayer Activity


**ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి**



ఆగష్టు నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జూలై 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com

## జూలై '23 పజిల్ - యోనా గ్రంథము (3- 4 అధ్యాయాలు)




**అడ్డం**

2. నీనెవె పట్టణము ఎవరి దృష్టికి గొప్పదై ఉన్నది?
6. జనులు ఎలా దేవుని వేడుకొనవలెను అని దూతలు నీనెవె పట్టణములో చాటించి ప్రకటన చేసిరి?
7. మత్స్యము యోనాను నేల మీద కక్కివేసెను. అంతట యెహోవా వాక్కు ------ యోనాకు ప్రత్యక్షమై సెలవిచ్చెను.
9. యోనా ఆ పట్టణములో నుండి పోయి దాని ----- న బసచేసి అచ్చట పందిరి యొకటి వేసికొనెను.
11. నీనెవె పట్టణము ------ ప్రయాణమంత పరిమాణము గల పట్టణము.
12. దేవుడు యోనాను సొరచెట్టు గురించి కోపించుట న్యాయమా? అని అడుగగా ఏమి పోవునంతగా కోపించుట న్యాయమే అనెను.
13. యోనా తలకు ----- తగలగా అతడు సొమ్మసిల్లి బ్రదుకుట కంటే చచ్చుట నాకు మేలనుకొనెను.
14. ఒకవేళ దేవుడు ----- పశ్చాత్తాప్తుడై మనము లయము కాకుండ తన కోపాగ్ని చల్చార్చుకొనును గనుక మనుష్యులు ఏదియు పుచ్చుకొనకూడదు (కుడినుండి)
15. యోనా దేని కంటే చచ్చుట మేలు అనుకున్నాడు?
18. మరుసటి ఉదయమందు దేవుడు ఒక ---- ఏర్పచగా అది ఆ చెట్టును తొలిచినందున చెట్టు వాడిపోయెను.
19. అందుకు యెహోవా నీవు కష్టపడుకుండను పెంచకుండను ఒక రాత్రిలోగనే పుట్టి పెరిగి ఒక రాత్రిలోగానే వాడిపోయిన యీ సొరచెట్టు విషయములో నీవు ------
20. నీనెవె మహాపురము ఎక్కువ జనసంఖ్య కలిగి ఏమి ఎరుగని జనముగా ఉన్నది? (కుడినుండి)
22. నీనెవె పట్టణపువారు దేవుని యందు విశ్వాసముంచి ----- చాటించిరి

**నిలువు**

1. ఎన్ని దినములకు నీనెవె పట్టణము నాశనమగునని యోనా ప్రకటించెను?
2. యెహోవా నన్నిక బ్రదకనియ్యక ---- యెహోవాకు మనవి చేసెను? (క్రింద నుండి)
4. మరియు ఎండకాయుగా దేవుడు వేడిమిగల ----- రప్పించెను (క్రింద నుండి)
5. దేవుడైన యెహోవా యోనాకు కలిగిన శ్రమ పోగొట్టుటకై ఏ చెట్టు పెరిగి యోనా తలపై నీడనిచ్చునట్లు చేసెను?
8. నీనెవె వారు ఏమి మానుకొనిరి? (క్రింద నుండి)
10. దేవుడు పశ్చాత్తాపపడి కీడుచేయక మానునని తెలిసికొని యోనా ముందుగానే ఎక్కడికి పారి పోయెను?
16. అందుకు యెహోవా నీవు ----- న్యాయ్యము? అని అడిగెను. (క్రింద నుండి)
17. నీనెవె పట్టణము జనసంఖ్య ఎంతకంటే ఎక్కువ?
19. నీనెవె పట్టణపు వారు దేవుని యందు ఏమి ఉంచిరి?
21. ఎవరి ఆజ్ఞ ప్రకారము యోనా నీనెవె పట్టణమునకు పోయెను?

– సునీత రవిబాబు,
గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

++++++++

## జూన్ '23 పజిల్ - యోనా గ్రంథము (1- 2 అధ్యాయాలు)

**అడ్డం**

1.బలి అర్పించి 3.యోనా 5.చిత్త ప్రకారముగా 7.నిద్రబోతా 8.ఘోరమాయెను 10.నీనెవె 12.సముద్రములో 14.నిర్దోషిని 15.ప్రాణాంతము 17.పారిపోవుచున్నట్టు 18.రక్షణ 19.ఉపద్రవము

**నిలువు**

2.అమిత్తయి 4.నావికులు 6.గాఢనిద్ర 9.యెహోవా సన్నిధిలోనుండి 10.నీ దేవుని ప్రార్థించుము 11.తర్షీషు 13.పరిశుద్ధాలయము 16.కృపాధారము

**విజేతలు :**

1.వై.సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి 2.బి.మౌనిక, సంగారెడ్డి 3.భవాని, మంచిర్యాల 4.వినోద, సంగారెడ్డి 5. మహేశ్వరి, స్టడీ సెంటర్

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

ఒక రోజు ఎలీషా షూనేము పట్టణమునకు పోగా, అచ్చట ఘనురాలైన యొక స్త్రీ భోజనమునకు రమ్మని అతని బలవంతము చేసెను గనుక అతడు ఆ మార్గమున వచ్చినప్పుడెల్ల ఆమె యింట భోజనము చేయుచు వచ్చెను. కాగా ఆమె తన పెనిమిటిని చూచి "మనయొద్దకు వచ్చుచు పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును" అని అన్నాడు (2 రాజులు 4:8-9). షూనేము పట్టణము ఎలీషా ఉండే గ్రామము నుండి 20 మైళ్ళ దూరము. కర్మేల్ పర్వతము షూనేము పట్టణము నుండి 25 మైళ్ళ దూరము. ఎలీషా స్వగ్రామము నుండి కర్మేల్ పర్వతమునకు తరచుగా ప్రయాణించేవాడు, షూనేము పట్టణము ఎలీషా మార్గమధ్యలో ఉంది. ఎలీషా కర్మేల్ పర్వతము దగ్గర ప్రార్థన, ధ్యానము, దేవుని మార్గము కొరకు కనిపెట్టడము చేసేవాడు. ఒక వ్యక్తి సాధారణముగా కాలి నడకన వెళ్ళితే రోజుకు 20 మైళ్ళ దూరము ప్రయాణించగలడు. ఈ షూనేమీయురాలు ఎలీషా నడకను, నడవడికను, భక్తిగల దైవజనుడని గమనించింది. ఎలీషాను భోజనమునకు రమ్మని అతని బలవంతము చేసింది. ఈ షూనేమీయురాలు భోజనముతో సరిపెట్టక బస, బల్ల, మంచము, పీట, దీప స్తంభము ఏర్పాటు చేసింది. ఈ షూనేమీయురాలు దేవుని సేవకుల అవసరాన్ని గుర్తించే స్త్రీ, దేవుని సేవకుల పట్ల శ్రద్ధా భక్తులు కనపరిచే స్త్రీ, తన ప్రజలను స్వజనులుగా భావించే స్త్రీ (నేను నా స్వజనులలో కాపురమున్నాననెను). ఈ షూనేమీయురాలు పౌలు చెప్పిన "సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది" వాక్య ప్రకారం జీవిస్తున్న స్త్రీగా చూడవచ్చు. ఎంత మంచి జీవనశైలి. దేవుని ప్రజలకు ఆశీర్వాదముగా ఉన్న ఎలీషా ప్రవక్తకు ఆశీర్వాదముగా ఉంది. ఉన్నతమైన జీవనశైలి, ఆలోచన విధానము కలిగిన వ్యక్తి. "మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను" (ఫిలిప్పీ 2:4-5).

క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మనము కలిగిఉందాం.
దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లించగలిగిన దానిని బట్టి

**ప్రార్థించండి**

1. ఆర్థిక సంవత్సరము 2023-24 గాను, స్టేట్ కౌన్సిల్ ఆమోదించిన నూతన బడ్జెట్ రూ.11 లక్షలను బట్టి (13% పెరిగింది).
2. స్టడీ సెంటర్లో ప్రింటింగ్ మరియు జిరాక్స్ పనుల నిమిత్తం ప్రింటర్‌కు అవసరమైన రూ 90000/- కొరకు
3. ఈ నెలలో ఉన్న లోటు రూ.98,000/- తీర్చబడులాగున

స్టడీ సెంటర్లో
సెప్టిక్ ట్యాంక్
నిర్మాణము నిమిత్తం
అవసరమైన
**రూ.4 లక్షల** కొరకు
ప్రార్థించండి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs.11 Lacs. | | | |
|---|---|---|---|
| MAY 29 TO JUNE 30 - 2023 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 7,40,096.00 | Field Staff Salary | 3,89,473.62 |
| Staff Support | 6,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,77,039.00 |
| | | Office Staff Salaries | 78,736.74 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 27,250.65 |
| Current Deficit | 98,301.17 | Missionary Upholders Trust (Payable) | 3,300.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Gratuity Fund | 17,258.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs &Maintenance | 26,671.16 |
| | | Staff Health Insurance | 40,345.00 |
| | | TS Prayer Day | 12,323.00 |
| **Total** | **8,44,397.17** | **Total** | **8,44,397.17** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| UESI (Support from EGF's) | 1,98,620.00 | UESI | 1,98,620.00 |

# నా ప్రేమను చెబుతారా



నా పేరే తెలియని ప్రజలు – ఎందరో ఉన్నారు
నా ప్రేమను వారికి ప్రకటింపన్ – కొందరే ఉన్నారు
ఎవరైనా – మీలో ఎవరైనా(2) – వెళతారా – నా ప్రేమను చెబుతారా

1. నేను నమ్మిన వారిలో – కొందరు మోసం చేసారు
   వెళతామని చెప్పి – వెనుకకు తిరిగారు
   ఎవరైనా – మీలో ఒక్కరైనా(2) – వెళతారా – నా ప్రేమను చెబుతారా

2. వెళ్ళగలిగితే మీరు – తప్పక వెళ్ళండి
   వెళ్ళలేకపోతే – వెళ్ళేవారిని పంపండి
   ఎవరైనా – మీలో ఒక్కరైనా(2) – వెళతారా – నా ప్రేమను చెబుతారా

3. రక్షణ పొందని ప్రజలు – లక్షల కొలదిగా ఉన్నారు
   మారుమూల గ్రామంలో – ఊరి లోపలి వీధుల్లో
   ఎవరైనా – మీలో ఎవరైనా(2) – వెళతారా – నా ప్రేమను చెబుతారా

4. నా పేరే తెలియని ప్రజలు – ఎందరో ఉన్నారు
   నా ప్రేమను వారికి ప్రకటింపన్ – కొందరే ఉన్నారు
   ఎవరైనా – మీలో ఒక్కరైనా(2) – వెళతారా – నా ప్రేమను చెబుతారా

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.

(For Private Circulation)